# మరో ఉదయం

TELUGU DAILY & NEWS CHANNEL

సంపుటి : 09 సంచిక : 125 పేజిలు : 08, వెల రూ. 5రూ/ ఆదివారం- 11 - మే - 2025


## చల్లని కబురు.. నేటి నుంచి వరుసగా మూడు రోజులు తొలకరి జల్లులు..!




- రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నేటి నుంచి వరుసగా మూడు రోజులపాటు చిరుచల్లులు కురవనున్నాయి.
- ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది.
- నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

హైదరాబాద్, మే 10: తెలంగాణ రాష్ట్ర వాసులకు వాతావరణ కేంద్రం చల్లని కబురు చెప్పింది. గరిష్ట ఉష్ణోగ్రతలతో ఎండల్లో అల్లాడిపోతున్న జనాలకు ఉపశమనం కలగనుంది.

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి

# సీఎం రేవంత్ దూరం..

- మిస్ వరల్డ్ పోటీలపై భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్
- ఈ నేపథ్యంలో పోటీల ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని సీఎం రేవంత్ నిర్ణయం
- గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి 72వ మిస్ వరల్డ్-2025 పోటీలు ప్రారంభం




హైదరాబాద్: బారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల ఎఫెక్ట్ ఇప్పుడు హైదరాబాద్‌లో జరిగే 72వ మిస్ వరల్డ్ పోటీలపై పడింది. గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో ఇవాళ్టి నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా... ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున పోటీలకు తరలివచ్చిన అతిథులకు ఇవ్వాల్సిన డిన్నర్ పార్టీని కూడా క్యాన్సిల్ చేసుకున్నారు. ఇక, ఈ పోటీలు దేశానికి, అలాగే తెలంగాణ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును తీసుకురానున్నాయి. అయితే, భారత్-పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇప్పుడు మిస్ వరల్డ్ పోటీలను రద్దు చేయడం లేదా వాయిదా వేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి.

## ఆపరేషన్ సిందూర్.. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ




- పాకిస్తాన్, భారతదేశాల మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.
- దీంతో జమ్మూ కశ్మీర్‌లో చదువుకుంటున్న విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.
- ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థులు లేఖ రాశారు.
- దీంతో వెంటనే కేంద్రమంత్రి బండి సంజయ్ రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు.

## భారత్-పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు




- వైమానిక శక్తి కీలక పాత్ర అంచనా.
- పాక్ -16 యుద్ధ విమానాల వినియోగంపై అమెరికా ఆంక్షలు
- కేవలం ఉగ్రవాద నిరోధానికే కేటాయింపు

ఢిల్లి:భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో,

## ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకో..


# జగన్‌పై లోకేష్ ఫైర్

- కుట్టు మిషన్లకు సంబంధించి జగన్ చేసిన ఫేక్ ప్రచారంపై మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.
- జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు.
- జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు.
- శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను.
- ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



అమరావతి, మే 10: ప్రభుత్వ సొమ్ముతో కుట్టుమిషన్లను కొని పసుపు రంగు వేసి అందిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ ఫైర్ అయ్యారు. ఫేక్ పార్టీ వైసీపీకి మంత్రి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వైసీపీ హయాంలో జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. జనం సొమ్మును కాజేయాలనే ఆలోచన తమకు లేదని స్పష్టం చేశారు. తాను ఎమ్మెల్యేగా లేని సమయంలో కూడా మంగళగిరి ప్రజలకు స్వయం ఉపాధికి ఆర్థిక సాయంతో చేయూతనందించానని.. మిగతా..2లో

## భారత్- పాక్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన..



- కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు.
- భారత్, పాక్ దేశాలకు మధ్యవర్తిత్వం వహించామని..
- భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి.

ఢిల్లి : భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా.. న్యూఢిల్లీ, మే 10: భారత్-పాకిస్తాన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు.

## ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తాం

# పాక్‌స్థాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్

## పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్

- దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని
- దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని అత్యున్నత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయం
- భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని




న్యూఢిల్లీ: పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు అంత ప్రతిదాడితో విరుచుకుపడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. ఈ భారత క్షిపణులు శుత్రువుల గుండెల్లో గుబులు పుట్టిస్తాయ్..వీటి స్పెషల్ ఏంటంటే..

## ఆర్మీకి విరాళాల వెల్లువ..

# నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్




- యుద్ధంలో ప్రాణాలకు తెగించి మరీ పోరాడుతున్న ఇండియన్ ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి.
- తమ వంతు సాయంగా జాతీయ రక్షణ నిధికి విరాళాలు అందజేస్తున్నారు.
- దేశ సాయుధ దళాలు ఉగ్రవాద నిర్మూలనలో చూపిస్తున్న ధైర్యం ప్రతీ భారతీయునికి గర్వకారణమన్నారు.

అమరావతి, మే 10: భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో ఆర్మీకి విరాళాలు వెల్లువెత్తుతున్నాయి. సైనికులకు తమ వంతు సహాయం అందించేందుకు తెలుగు రాష్ట్రాల్లో ప్రజాప్రతినిధులు

## భారత క్షిపణులు శుత్రువుల గుండెల్లో

# గుబులు పుట్టిస్తాయ్..




- శత్రువులకు దడ పుట్టించే బలమైన ఆయుధ శక్తిని భారత్ కలిగి ఉంది.
- అత్యాధునిక సాంకేతికతతో అభివృద్ధి చేసిన బాలిస్టిక్ క్షిపణులు ఇప్పుడు దేశ రక్షణకు అస్త్రాలుగా మారాయి.
- ఇటీవల పాకిస్తాన్ దాడులను బాలిస్టిక్ క్షిపణులు తిప్పికొట్టాయి.
- పాకిస్తాన్ దాడులను భారత్ చాకచక్యంగా తిప్పికొడుతోంది.

ఢిల్లి: భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో ఇరు దేశాల్లో కూడా దాడులు జరుగుతున్నాయి. ఇదే సమయంలో పాకిస్తాన్ దాడులను

# భారత్- పాక్ యుద్ధంపై ట్రంప్ సంచలన ప్రకటన..

కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించినట్లు ట్రంప్ ప్రకటించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా.. సంచలన పోస్ట్ చేశారు. కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. భారత్, పాక్ దేశాలకు మధ్యవర్తిత్వం వహించామని.. సుదీర్ఘ చర్చల తర్వాత తక్షణ కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని ట్రంప్ పేర్కొన్నారు. యుద్ధ విరమణకు భారత్, పాక్ అంగీకరించినందుకు సంతోషంగా ఉందన్నారు ట్రంప్.

### భీకర దాడులు..

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో.. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. పాక్ ప్రోద్బలంతోనే ఈ ఉగ్రదాడి జరిగిందని, ఇందుకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని భారత్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్‌లో ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడులు చేసింది. ఈ దాడిలో 100 మంది వరకు ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో టెర్రరిస్ట్ టాప్ లీడర్స్ కూడా ఉన్నట్లు తాజాగా భారత ప్రభుత్వం ప్రకటించింది.

### పాక్ ప్రతిదాడి.. భారత్ ఉగ్రరూపం..

ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ దాడి చేయడంలో పాకిస్థాన్ రెచ్చిపోయింది. భారత్‌లోని 15 నగరాలను టార్గెట్ చేస్తూ మిస్సైల్స్, డ్రోన్స్ వదిలింది. అయితే, భారత్ ఈ మిస్సైల్స్‌ను ధ్వంసం చేసింది. అయినప్పటికీ.. పాక్ తన బుద్ధి మార్చుకోకుండా అటాక్ చేయడంతో.. భారత్ ప్రతిదాడులకు పాల్పడింది. దీంతో హడలిపోయిన పాకిస్థాన్.. యుద్ధం ఆపేలా చూడాలంటూ అమెరికాతో కాళ్లబేరం సాగించింది. దీంతో కల్పించుకున్న అమెరికా.. భారత్, పాక్‌తో సంప్రదింపులు జరిపింది. కాల్పుల విరమణకు అంగీకరింపజేసింది. ఇదే విషయాన్ని తెలుపుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.

## ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తాం:
# పాక్‌స్థాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్

భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. అనంతరం నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం అంతర్గతా భద్రతా చర్యలుగానే పరిగణించలేమని, ప్రతిస్పందన అత్యంత భీకరంగా ఉంటుందనే ప్రత్యక్ష హెచ్చరిక సందేశాన్ని భారత్ ఇచ్చినట్లయింది.

## ఈ భారత క్షిపణులు శత్రువుల
# గుండెల్లో గుబులు పుట్టిస్తాయ్..

భారత్ చాకచక్యంగా తిప్పికొడుతోంది. ఈరోజు కూడా పాకిస్తాన్ చేసిన దాడులను భారత వైమానిక రక్షణ వ్యవస్థ ఈజీగా కూల్చి వేసింది. అందుకోసం భారత్ బాలిస్టిక్ క్షిపణులను ఉపయోగించింది. మే 8, 9 తేదీల్లో రాత్రి పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో ఇండియాపై దాడులకు దిగగా, వీటిని భారత బాలిస్టిక్ క్షిపణులు అడ్డుకుని పేల్చేశాయి. రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో పాకిస్తాన్ ప్రయోగించిన అబ్దాలి బాలిస్టిక్ క్షిపణిని భారత సైన్యం పేల్చి వేసింది. ఈ క్షిపణి పరిధి 180 నుంచి 200 కిలోమీటర్లు. భారత సైన్యం దగ్గర ఇలాంటివి అనేక బాలిస్టిక్ క్షిపణులు ఉన్నాయి. శత్రు దేశాల గుండెల్లో భయం కలిగించే ఈ క్షిపణులు, భారత్‌కు రణరంగంలో అగ్రగామిగా నిలుస్తున్నాయి. అయితే వీటి స్పెషల్ ఏంటి, ఎలా పనిచేస్తాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

### బాలిస్టిక్ క్షిపణులు అంటే ఏంటి

బాలిస్టిక్ క్షిపణులు రాకెట్ చోదక ఆయుధాలు. ఇవి దూరం నుంచి వచ్చే లక్ష్యాలను సులభంగా గుర్తించి పేల్చేస్తాయి. వీటిని అనేక ప్రాంతాల నుంచి కూడా ప్రయోగించుకోవచ్చు. అంటే నేల ఉపరితలం, విమానం, ఓడ, జలాంతర్గామి వంటి ప్రాంతాల నుంచి కూడా ఉపయోగించవచ్చు. సుదూర లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం, ??అధిక వేగం, పేలోడ్ సామర్థ్యం వంటి లక్షణాలతో బాలిస్టిక్ క్షిపణులు సిద్ధంగా ఉన్నాయి.

### ఇవి ఎలా పని చేస్తాయి

బాలిస్టిక్ క్షిపణి ప్రత్యేకత ఏమిటంటే ఇందులో అమర్చిన రాకెట్ ఇంజన్లు క్షిపణిని పైకి వేగవంతం చేసి అధిక వేగంతో తీసుకెళ్లడానికి శక్తిని ఉత్పత్తి చేస్తాయి. దీని తరువాత ఇంజిన్ ఆగిపోతుంది. క్షిపణి రెండో దశలోకి ప్రవేశిస్తుంది. ఈ సమయంలో అది ప్రధానంగా గురుత్వాకర్షణ ప్రభావంతో అంతరిక్షం గుండా దూసుకెళ్తుంది. చివరి దశలో అది మళ్లీ భూ వాతావరణంలోకి ప్రవేశించి దాని నిర్దేశిత లక్ష్యం వైపు చేరుకుంటుంది. ఈ క్రమంలో పరిధి ఆధారంగా బాలిస్టిక్ క్షిపణులు ప్రధానంగా ఐదు రకాలుగా ఉన్నాయి.

## భారత్-పాకిస్థాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు

ఏ దేశ వైమానిక శక్తి పైచేయి సాధిస్తుందనేది చర్చనీయాంశంగా మారింది. ఘర్షణ ఎలాంటి మలుపు తిరిగినా, వైమానిక దళాలదే కీలక పాత్ర అని రక్షణ నిపుణులు భావిస్తున్నారు.

### వైమానిక బలాల పోలిక, -16ల పరిమితులు

భారత వైమానిక దళం వద్ద 680కి పైగా యుద్ధ విమానాలుండగా, పాకిస్థాన్‌కు సుమారు 410 ఉన్నాయి. వీటిలో 75 అమెరికా తయారీ -16 ఫైటర్ జెట్‌లు. వీటిని భారత్‌పై ఉపయోగించరాదని అమెరికా గతంలోనే స్పష్టమైన ఆంక్షలు విధించింది. ఉగ్రవాద నిరోధక చర్యలకే ఇవి కేటాయించబడ్డాయి, ఇతర దేశాలతో సంప్రదాయ యుద్ధానికి కాదని అమెరికా స్పష్టంగా చెప్పింది. ఒకవేళ... ఈ ఎఫ్-16 జెట్ ఫైటర్లను భారత్ పై ఉపయోగిస్తే... పాక్ కు అమెరికా ఆ విమానాల విడిభాగాల సరఫరా, నిర్వహణ ఒప్పందాలు నిలిపివేస్తుంది. కాబట్టి పాక్ ఈ యుద్ధ విమానాల వినియోగంపై ఆచితూచి వ్యవహరించవచ్చు.

### పాకిస్థాన్ ప్రత్యామ్నాయాలు

-16లపై ఆంక్షల దృష్ట్యా, పాకిస్థాన్ చైనా నుంచి పొందిన విగోరస్ డ్రాగన్ విమానాలపై భారీ ఆశలు పెట్టుకుంది. ఇవి చైనాకు చెందిన అత్యంత అధునాతన లాంగ్-రేంజ్ ఎయిర్ టు ఎయిర్ -15 క్షిపణులను కలిగి ఉంటాయి. వేగం, పరిధి రీత్యా వీటిని భారత రఫేల్‌కు పోటీగా పాక్ భావిస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ వద్ద 25 నుంచి 30 వరకు విమానాలున్నాయని, వీటితో పాటు -17 బ్లాక్ ఫైటర్లు కూడా ఆ దేశ వాయుసేనకు అందుబాటులో ఉన్నాయి.

## మిస్ వరల్డ్ పోటీల ప్రారంభోత్సవానికి
# సీఎం రేవంత్ దూరం..

అలాగే విమాన సర్వీసుల మార్పులు, రద్దుల ప్రభావం కూడా ఈ పోటీలపై ఉండనుంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా 120 దేశాల నుంచి వచ్చే పోటీదారులకు, స్పాన్సర్లకు, అంతర్జాతీయ మీడియాకు పూర్తి స్థాయి భద్రత కల్పించడం అతిపెద్ద సవాలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని వ్యూహాత్మక ప్రదేశాలు, సాధారణ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, వీరికి కూడా రక్షణ కల్పించాల్సి ఉంటుంది. మూడు వారాల పాటు ఇంత పెద్ద సంఖ్యలో అంతర్జాతీయ అతిథులకు భద్రత కల్పించడం పోలీసు యంత్రాంగానికి పెనుభారంగా మారవచ్చు అనే వాదనలు వినిపిస్తున్నాయి.

## చల్లని కబురు.. నేటి నుంచి వరుసగా
# మూడు రోజులు తొలకరి జల్లులు..!



రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో నేటి నుంచి వరుసగా మూడు రోజులపాటు చిరుచల్లులు కురవనున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం శనివారం (మే 10) ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో వాతావరణ గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఇక ఇవాళ కూడా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. మరోవైపు ఈ సారి నైరుతి రుతుపవనాలు కాస్త ముందుగానే దేశంలోకి ప్రవేశించనున్నట్లు వాతావరణ శాఖ ఈ రోజు వెల్లడించింది. ఎప్పుడూ జూన్ 1న కేరళను తాకే రుతుపవనాలు ఈ ఏడాది 4 రోజులు ముందుగానే ఎంట్రీ ఇవ్వనున్నాయి. దీంతో ఇప్పటికే మండే ఎండలతో అల్లాడిపోతున్న జనాలకు కాస్త ముందుగానే ఉపశమనం లభించినట్లైంది. పైగా ఈ ఏడాది సగటు కంటే కాస్త ఎక్కువగానే వర్షపాతం నమోదవుతుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. దీంతో పంటలు కూడా సమృద్ధిగా పండి నిత్యవసరాల ధరలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అధిక పంటల దిగుబడితో ఏడాదంతా శుభ్రప్రదం కావాలని రైతులు కోరుకుంటున్నారు.


# ఆర్మీకి విరాళాల వెల్లువ.. నెల జీతం ఇచ్చిన ఏపీ స్పీకర్

మొదటి పేజి తరువాయి

తమ నెల జీతాన్ని ఆర్మీకి విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. తాజాగా ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తన నెల వేతనాన్ని జాతీయ రక్షణ నిధికి విరాళంగా ఇచ్చారు. ఆన్‌లైన్ పేమెంట్ ద్వారా ఈ విరాళాన్ని స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ.. దేశ సాయుధ దళాలు ఉగ్రవాద నిర్మూలనలో చూపిస్తున్న ధైర్యం ప్రతీ భారతీయునికి గర్వకారణమన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న జవాన్లకు తన వంతు సంఘీభావంగా, సైనికులకు బాసటగా తన నెల జీతం రూ.2,17,000/ జాతీయ రక్షణ నిధికి విరాళంగా అందజేసినట్లు తెలిపారు. దేశ భద్రత కోసం సాయుధ దళాలు చేస్తున్న కృషి దేశ ప్రజలందరిలో జాతీయభావనను పెంపొందించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

జవాన్ల కోసం ప్రత్యేక పూజలు

మరోవైపు ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని.. ఇండియన్ ఆర్మీ క్షేమంగా ఉండాలంటూ రాష్ట్రంలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాలయాల్లో ఆర్మీ కోసం రాజకీయ నేతలు పూజలు చేస్తున్నారు. విశాఖలోని మురళినగర్‌లో ఉన్న వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఎమ్మెల్యే





విష్ణు కుమార్ రాజు ప్రత్యేక పూజలు చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని, భారత సైనికులు, ప్రజలు క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ సరిహద్దుల్లో ఉన్న సైనికులకు శారీరక శక్తితో పాటు మనోధైర్యం ఇవ్వాలని ప్రత్యేక పూజలు చేశామన్నారు. భారత్ ఉగ్రవాదులపై దాడులు చేస్తుంటే పాకిస్థాన్ మన దేశ పౌరులపై దాడులు చేయడం అత్యంత హేయమని మండిపడ్డారు. ముష్కరులపై యుద్ధంలో భారత్ విజయం సాధిస్తుందని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

భారత్ విశ్వగురువుగా మారాలి: పాకా సత్యనారాయణ

ప్రధాని మోదీకి, వారి మంత్రివర్గానికి, సైన్యానికి ఖచ్చితమైన విజయం చేకూరాలని భీమవరం దేవాలయాల్లో పూజలు చేశామని ఎంపీ పాకా సత్యనారాయణ తెలిపారు. తీవ్రవాదాన్ని అణిచే ధర్మపోరాటంలో భారత్ తరఫున ప్రపంచం మద్దతు తెలుపుతుందన్నారు. ఆధ్యాత్మిక శక్తి, దైవ బలం భారత్‌కు అందాలన్నారు. ముష్కరులు అంతా ఈ యుద్ధంలో నేలమట్టమై వారి స్థితి గతులు మారిపోవాలని తెలిపారు. ఈ ధర్మ యుద్ధంలో భారత్ విశ్వగురువుగా నిలబడాలని ఎంపీ పాకా సత్యనారాయణ ఆకాంక్షించారు. కడప జిల్లాలోని గండి ఆంజనేయస్వామి ఆలయంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్లు, బీజేపీ నాయకులు, ప్రజలు పూజలు చేశారు. యుద్ధంలో ప్రాణాలు కోల్పో యిన వీరజవాన్ల కుటుంబాలకు ధైర్యాన్ని ఇవ్వాలని పూజలు చేశారు. పాకిస్థాన్‌తో తలపడుతున్న జవాన్లకు శక్తినివ్వాలని రిటైర్డ్ ఆర్మీ జవాన్లు ప్రత్యేక పూజలు చేశారు. యుద్ధంలో పాల్గొనడానికి మాజీ సైనికుల అవసరం వస్తే ప్రాణాలు ఇవ్వడానికైనా సిద్ధంగా ఉన్నామని రిటైర్డ్ జవాన్లు తెలిపారు.

# ఆపరేషన్ సిందూర్.. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు తెలుగు విద్యార్థుల లేఖ

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్: యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయామని.. తమను ఆదుకోవాలని, కశ్మీర్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు యూనివర్సిటీకి చెందిన ఏపీ, తెలంగాణ విద్యార్థులు ఇవాళ(శనివారం) లేఖ రాశారు.వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. జిల్లా కలెక్టర్, వర్సిటీ డీన్‌తో బండి సంజయ్ మాట్లాడారు. తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని బండి సంజయ్ కోరారు. ఏపీ, తెలంగాణకు చెందిన 23 మంది విద్యార్థులను జమ్మూకశ్మీర్ యంత్రాంగం తరలిస్తున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో జమ్మూ కశ్మీర్ లోని యుద్ధ ప్రాంతంలో చిక్కుకుపోయి ఆందోళనకు గురవుతున్న తెలుగు విద్యార్థులను జమ్మకశ్మీర్ అధికార యంత్రాంగం సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సిద్ధమైంది. తెలంగాణ, ఏపీకి చెందిన మొత్తం 23 మంది విద్యార్థులు కశ్మీర్ యుద్ధ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జమ్మూ కశ్మీర్ లోని షేర్-ఇ-కాశ్మీరీ వ్యవసాయ విజ్ఞాన, సాంకేతిక విశ్వవిద్యాలయం )లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 23 మంది తెలుగు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. గత కొద్దిరోజులుగా పాకిస్తాన్ డ్రోన్ల సాయంతో, క్షిపణులతో కశ్మీర్‌లోని ప్రజలు నివసిస్తున్న ఇళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్మీ శిబిరాలపై దాడి చేస్తుండటంతో ఆ ప్రాంత ప్రజలంతా తీవ్రమైన భయాందోళనల్లో ఉన్నారు. ఎప్పుడు ఏమవుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీనికితోడు అక్కడి





ఎయిర్ పోర్టులు మూసివేయడంతో అక్కడ చదువుకుంటున్న తెలుగు విద్యార్థులు బయటకు రాలేక ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో తమ దుస్థితిని వివరిస్తూ 23 మంది తెలుగు విద్యార్థులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు లేఖ రాశారు.

పరిస్థితి భయానకంగా ఉంది.. సాయం చేయండి...

'మేము యుద్ధ ప్రాంతంలో చిక్కుకుని ఉన్నాం. మేం చదువుకునే విశ్వవిద్యాలయాల్లోనే ఉన్నప్పటికీ ఇక్కడి పరిస్థితి వేగంగా దిగజారిపోతోంది. పరిస్థితి భయానకంగా ఉంది. విమాన సేవలు నిలిపివేయడంతో మేము జమ్మూ కశ్మీర్ నుంచి బయటకు వెళ్లలేకపోతున్నాం. ఈ ప్రమాదకర ప్రాంతం నుంచి మమ్మల్ని తక్షణమే తరలించి ఆదుకోండి' అని విద్యార్థులు అభ్యర్థించారు. ఆ లేఖను పరిగణనలోకి తీసుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంబంధిత జిల్లా కలెక్టర్, %ాఖఖాూు% వర్సిటీ డీన్‌లతో మాట్లాడి తెలుగు విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కోరారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సూచనతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం 23 మంది విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టింది.

# ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకో.. జగన్‌పై లోకేష్ ఫైర్

మొదటి పేజి తరువాయి

అందంతా తన సొంత నిధులతో చేసినట్లు చెప్పుకొచ్చారు. ఇకనైన ఫేక్ ప్రచారాలు మానుకో అంటూ జగన్‌పై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

### లోకేష్ ట్వీట్ ఇదే..

'జగన్ అధికారంలో ఉన్న ఐదేళ్లూ ప్రజలని గాలికి వదిలేసి, జనం సొమ్ము దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. అప్పుడు నేను ఎమ్మెల్యేనీ కూడా కాను. ప్రజల కోసమే పుట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుడిగా, నా మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు స్వయం ఉపాధికి చేయూతనందించాలని నిర్ణయించుకున్నాను. మహిళలు, చేనేతలు, స్వర్ణకారులు, చిరువ్యాపారులకు అవసరమైన సామాగ్రి, ఆర్థిక సాయంతో చేయూతనందించాను. వీటన్నింటికీ నా సొంత నిధులు వెచ్చించాను. కుల, మత అంతరాలు పాటించకుండా... తమ



కాళ్లపై తాము నిలబడాలనుకునే మహిళామణులు వేలాది మందికి స్త్రీశక్తి పేరుతో ఉచితంగా శిక్షణ ఇచ్చాము. ట్రైనింగ్ పూర్తయ్యాక సర్టిఫికెట్లు, ఉచితంగా టైలరింగ్ మిషన్, మెటీరియల్ అందజేశాను' అని చెప్పుకొచ్చారు. 'మంగళగిరి స్త్రీ శక్తి కేంద్రం 2022,జూన్20న ప్రారంభించాం. ఈ కేంద్రం ఇప్పటి వరకూ 43 బ్యాచుల్లో 2226 మంది శిక్షణ పూర్ తిచేసుకోగా, వీరందరికీ మిషన్లు అందజేశాం. తాడేపల్లిలో స్త్రీ శక్తి కేంద్రం 2023, ఫిబ్రవరి 1న ప్రారంభమైంది. ఇక్కడ 17 బ్యాచుల్లో శిక్షణ తీసుకున్న 666 మందికి మిషన్లు ఉచితంగా ఇచ్చాం. దుగ్గిరాలలో 2023 ఏప్రిల్ 10న ఆరంభించిన స్త్రీశక్తి కేంద్రంలో 16 బ్యాచుల్లో 616 మంది ట్రైనింగ్ పూర్తి చేసుకోగా, వీరందరికీ మిషన్లు పంపిణీ చేశాం. ఇప్పటి వరకూ 3508 మందికి శిక్షణ పూర్ తిచేసి, ఉచితంగా నాణ్యమైన కుట్టు మిషన్లు అందజేశాం. ఇవన్నీ నా జేబులోంచి తీసిన డబ్బులు, నా ఖాతాల నుంచి వెచ్చించిన సొమ్ములు కాబట్టే...శుభానికి సంకేతమైన నా పార్టీ పసుపు రంగు మిషన్లు ఇచ్చాను. జనం సొమ్ముతో పెట్టిన పథకాలకు నీలా పార్టీ రంగులు, నీ పేర్లు పెట్టుకోవాలనే యావ మాకు లేదు. నీ అబద్ధం తాత్కాలికం. మా నిజం శాశ్వతం. ఇకనైనా ఫేక్ ప్రచారాలు మానుకోవాలి' మంత్రి లోకేష్ ట్వీట్ చేశారు.

## పాకిస్తాన్ మనపై యుద్ధానికి తలపడితే..
# మరోసారి కొత్త దేశం అవతరిస్తుందా?

భారత దేశ సైనిక పటిమకు, వ్యూహానికి అద్దం పట్టింది మే 6 అర్ధరాత్రి 1.05 నుండి 1.30 ని. ల వరకు భారత్ జరిపిన ఆపరేషన్ సిందూర్. ఎవరు ఊహించని విధంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ఖచ్చితమైన లక్ష్య ఛేదనతో, పాకిస్తాన్ పౌరులకు, సైనిక స్థావ రాలకు ఎటువంటి నష్టం కలుగకుండా, అంత ర్జాతీయ సరిహద్దు అతిక్రమించకుండా ఏకంగా తొమ్మిది ఉగ్ర కేంద్రాలను భారత్ ధ్వంసం చేసి, వంద మందికి పైగా ఉగ్రవాదులను నిర్జించి పహెల్గాం అమరులకు నివాళులు అర్పించింది.

ఆపరేషన్ సిందూర్‌కు అంతర్జాతీయ ప్రశంసల వెనక కారణాలు..

భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత మొట్ట మొదటి సారిగా ఉగ్రవాద సంస్థలకు పాకిస్తాన్ స్వర్గధామంగా మారిం దనే విషయాన్ని ప్రపంచ దేశాలకు ఆధారాలతో తెలియజెప్పి వారి మద్దతును పొందడంలో భారత్ సఫలీకృతం అయింది. ప్రధాని మోడీ, విదేశాంగ మంత్రి జయశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, ఇతర అధికారులు నిరంతరం వివి ధ దేశాలతో జరిపిన సంప్రదింపులు సత్ఫలితాలు ఇచ్చాయి. పాకిస్తాన్ కోరి మరీ పెట్టించుకున్న భద్రతా మండలి సమావేశంలో తనకు మిత్ర దేశమైన చైనాతో సహా ఒక్క దేశం కూడా వారికి మద్దతుగా నిలవలేదంటే అది దౌత్యపరంగా భారత్ సాధించిన అద్భుత విజయంగా భావించాలి.

సొంత ప్రాంతాన్ని కాపాడుకోలేదు కానీ.. మనపై యుద్ధం చేస్తుందా?

### సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ..

1947లో దేశ విభజన జరిగి భారత్, పాకిస్తాన్ దేశాలుగా ఏర్పడినప్పటి నుండి పాకిస్తాన్ భారతదేశాన్ని ఏదో విధంగా ఇబ్బంది పెడుతూనే ఉంది. దేశ విభజన జరిగిన ఏడాదే ట్రైబల్ మిలిటెంట్ల ముసుగులో పాకిస్తాన్ ఆర్మీ కశ్మీరులో కొంత భాగాన్ని ఆక్రమించుకుని పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ పేరుతో తమ ఆధీనంలో ఉంచుకుంది. 1965లో భారత్ పాక్ యుద్ధం, 1971 బంగ్లాదేశ్ విమోచన పోరాటం, 1999లో జరిగిన కార్గిల్ (ఆపరేషన్ విజయ్) యుద్ధాలలో అవమానకరమైన ఓటములను చవి చూసిన తదుపరి ప్రత్యక్ష పోరాటానికి బదులుగా సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్స హిస్తూ, భారత్ పైకి ఉగ్రమూకలను ఉసిగొల్పుతూ దాయాది దేశం ప్రచ్ఛన్న యుద్ధానికి పాల్పడడం అలవాటుగా మార్చు కుంది. కశ్మీర్‌కు ప్రధాన ఆదాయ




వనరైన పర్యాటక రంగాన్ని దెబ్బతీసి తద్వారా స్థానిక యువతకు ఉపాధి లభ్యం కాకుండా చేసి వారిని ఉగ్రవాదం వైపు ఆకర్షించాలనే దుర్లక్ష్యంతో ఏప్రిల్ 22న పహెల్గాంలో మత ప్రాతిపదికతో ఉగ్రదాడి జరిగింది. అయితే క్లిష్ట సమయంలో అత్యంత చాకచక్యంగా భారత ప్రభుత్వం చేపట్టిన దౌత్యం, ప్రత్యర్థిని ఆర్థిక దిగ్బంధనం చేసింది.

ఈ మహిళలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం!

### అష్ట దిగ్బంధనం

సిందూర్ పేరు నుంచి ఉగ్ర లక్ష్యాలను నిర్మూలించే వరకు ఆపరేషన్ సిందూర్ అనేక ప్రత్యేకతలు కలిగి ఉంది. పుల్వామా దాడి అనంతరం భారత ప్రభుత్వం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపి వేయడం, పాకిస్తాన్ సరిహద్దులను మూసివేయడం, సార్క్ వీసా మినహాయింపు పథకం కింద పాకిస్తానీ జాతీయులు భారతదేశంలోకి ప్రవేశించకుండా నిషేధించడం వంటి అనేక నిర్ణయాత్మక చర్యలను అమలు చేసింది. పాకిస్తాన్ వ్యవసాయ రంగానికి, ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైన సింధు జలాలను ఆపాలని భారత్ తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్‌కు ఆశనిపాతం వంటిది. ఒప్పందం కుదిరిన తర్వాత ఎప్పుడూ సింధూ జలాల పంపిణీ ఆపడం జరగలేదు. పాకిస్తాన్ ప్రభుత్వం ఊహకు అందని విధంగా ప్రధాని మోడీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల దాయాది దేశ ప్రజలలో పాలకులపై అసహనం ఏర్పడే అవకాశం ఉంది. సింధు జలాల విషయంలో బిలావల్ భుట్టో చేసిన ఆడంబర ఆర్తనాదాలకు కారణమిదే.

### పీవోకే స్వాధీనం తప్పదా?

ఆధునిక యుద్ధంలో మనదే ఆధిపత్యం

మన సైనిక బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఎల్.ఓ.సి నుండి 6-100 కి.మీ పరిధిలో ఉన్న భవల్పూర్ జిల్లాలోని మార్కాజ్ సుభాన్ అల్లా, మార్కాజ్ తైబా ( ముర్దిక్), సియాల్ కోటలోని మెహ్మూనాజోయా, సర్జాల్ ఉగ్ర శిబిరాలను కూల్చేశాం. భారత అమ్ములపొదిలో ఉన్న అత్యాధునిక ఆయుధాలైన స్కాల్స్ క్షిపణులు, హ్యామర్ బాంబులు, కమకాజీ డ్రోన్లతో విలయాన్ని పాకిస్తాన్ కు పరిచయం చేశాం. గతంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రదాడులకు ప్రతీకారంగా భారత్ దాడులు చేసినా అవి పీవోకే, ఎల్.ఓ.సి సమీప ప్రాంతాలకే పరిమితం అయ్యాయి. కానీ బంగ్లాదేశ్ విమోచన యుద్ధం తర్వాత మొదటి సారిగా ఎల్.ఓ.సికి 100 కి.మీ దూరంలో పాకిస్తాన్‌లో అత్యంత ప్రాముఖ్యత కలిగిన పంజాబ్ ప్రావిన్స్‌లోని బహువాల్పూరులో ఉన్న ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు, ఉగ్రవాద శిక్షణా కేంద్రాన్ని భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ ప్రదేశానికి సమీపంలోనే ఉన్న పాకిస్తాన్ ఆర్మీ రెజిమెంటల్ సెంటర్లకు చిక్కకుండా, వాటికి ఏటువంటి నష్టం కలిగించకుండా దాడిని నిర్వహించగలగడం ఆధునిక యుద్ధంలో భారత ఆధిపత్యానికి నిదర్శనం.

### భారత్ వైపే తక్కిన ప్రపంచం

పహెల్గాం దాడిపై బదులిచ్చే రక్షణ హక్కు భారత్‌కు ఉందని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయి. భారత్ సైన్యం కేవలం ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది కానీ సైనిక స్థావరాలపై దాడి చేయలేదు. ఇప్పుడు పాకిస్తాన్ పని అడకత్తెరలో పోక చెక్కలా మారింది. భారత్ యుద్ధం మొదలెట్టిందని చెప్పడానికి వీలు లేదు. అదే సమయంలో తమ భూభాగంపై దాడి చేసి ఉగ్ర శిబిరాలను నాశనం చేసిన నిజాన్ని జీర్ణించుకోలేదు. ప్రతీకార చర్యలు మొదలెడితే పూర్తి స్థాయి యుద్ధానికి తలపడిన నింద పాకిస్తాన్ భరించాలి. ఏ విధమైన చర్యలు తీసుకోకపోతే సైన్యంలో అసంతృప్తి రాజుకుంటుంది. ఒకవేళ యుద్ధానికి తలపడితే భారత దేశ సైనిక బలాన్ని తట్టుకునే సామర్థ్యం, యుద్ధం కొనసాగించే ఆర్థిక బలం దివాళా అంచున ఉన్న పాకిస్తాన్ దేశానికి లేదు. ఈ విజ్ఞత కోల్పోయి పాకిస్తాన్ పూర్తిస్థాయి యుద్ధానికి తెగిస్తే ఆపరేషన్ సిందూర్ వలన బలూచిస్తాన్ దేశం అవతరించడమే కాకుండా, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో అంత ర్భాగం అయ్యే అవకాశం సంభవించవచ్చు. జనరల్ నరవనే పేర్కొన్నట్లు "పిక్చర్ అభీ బాకీ హై".

# సంపాదకీయం

## పది పరీక్షలపై పునరాలోచించాలి

'ఇంట్లో ఎలుకలు ఉన్నాయని ఇంటిని తగలబెట్టుకోలేం కదా!?' అచ్చం అలాగే ఉంది! పదోతరగతి పరీక్షా విధానం మార్పు పట్ల తెలంగాణ విద్యాశాఖ అధికారుల వైఖరి. ప్రైవేటు విద్యాసంస్థలు 20శాతం మార్కులు సంపూర్ణంగా వేసుకుంటున్నారనే ఆరోపణతో మొత్తం పరీక్షా విధానం ర్యాంకుల నుంచి మార్కుల వైపు మళ్ళించడం పూర్తిగా చట్టవిరుద్ధం. ప్రైవేటు విద్యా వ్యవస్థపై అదుపు పేరుతో వారి దోపిడిని మరింత పెంచే మార్పు ఇది. ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు మార్కుల పేరుతో పిల్లలను భౌతికంగా, మానసికంగా హింసిస్తున్నారు. చదువులను 'భట్టీయం'గా మారుస్తున్నారు కాబట్టి, ఇది మారాలని కోరిన మీదట, విద్యాహక్కు చట్టం%-%2009 అమలులోకి వచ్చింది. అందుకనుగుణంగా 6%-%9 తరగతుల పరీక్షా విధానం విద్యా హక్కు చట్టం సెక్షన్ 19(1)హెచ్ నిబంధనలు సూచించిన విధంగా 'నిరంతర సమగ్ర మూల్యాంకనం'(సీసీఈ) పద్ధతిలో మార్పు జరిగింది. దీనిప్రకారం ఒక సబ్జెక్టులో ఏడాది కాలాన్ని నాలుగు భాగాలుగా విభజించి నిర్మాణాత్మక మూల్యాంకనం (యఫ్ఏ1, యఫ్ఏ%-%2, యఫ్ఏ%-%3, యఫ్ఏ%-%4) జరుపుతారు. ఇది రొటిన్ పరీక్షా విధానానికి భిన్నం. ఫార్మెటివ్ అసెస్మెంట్‌లో విద్యార్థుల 1) రాతాంశం 2) పఠనాంశం 3) ప్రాజెక్టు వర్క్ (పాఠశాల బయట విద్యార్థి పాఠ్యాంశానికి అనుగుణంగా చేసే యాక్టివిటీ) 4) స్లిప్ టెస్టు (పాఠ్యాంశం తర్వాత ఫీడ్ బ్యాక్ టెస్టు) ఈ నాలుగు అంశాల పరిశీలన మీదట ఉపాధ్యాయులు ఒక్కో అంశానికి ఐదు మార్కుల చొప్పున మొత్తం 20 మార్కులు ఇస్తారు. నాలుగు ఫార్మెటివ్ అసెస్మెంట్ సగటు తీసి ఇరవై మార్కులు గరిష్ఠంగా ఏడాది పరీక్షలో కలుపుతారు. ఇక రెండో అంశం ఏమంటే సంగ్రహానాత్మక మూల్యాంకనం (యస్ఏ%-%1, యస్ఏ%-%2) ఇది సబ్జెక్టును రెండు భాగాలుగా విభజించి 40o40 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఇది ఆయా సబ్జెక్టుల్లో పాఠ్యాంశం సామర్థ్యాలు విద్యార్థులకు ఎంతవరకు అందాయో పరిశీలన చేసే కీలక పరీక్ష. ఇది విద్యార్థి నేర్చుకున్న అభ్యసనానుభవాలను, సామర్థ్యాలను పరీక్షిస్తుంది. దీనిని 2010 నుంచి 6%-%9 తరగతులకు అమలుపరుస్తూ, 2014లో పదోతరగతిలో కూడా అమలుపరిచారు. వాస్తవంగా పాఠశాలలో 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' జరిపి ర్యాంకులతో కూడిన తుది సర్టిఫికెట్‌ను ఎస్సెస్సీ బోర్డు జారీ చేస్తే సరిపోతుంది. కానీ, తమ సంప్రదాయిక పరీక్షా విధానం వదులుకోవడానికి ఇష్టపడని బోర్డు విద్యా హక్కు చట్టం సూచించిన 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' ప్రక్రియలోనే యస్ఏ%-%1, యస్ఏ%-%2 కలిపి 80మార్కులు వార్షిక పరీక్షగా నిర్వహించి, సబ్జెక్టు ఉపాధ్యాయులు ఇచ్చే 20మార్కుల గరిష్ఠ సగటును కలుపుతోంది. మార్కులకు బదులు ఎస్సెస్సీ బోర్డు ర్యాంకులతో సర్టిఫికెట్లు జారీచేసింది. అయితే 20శాతం ఫార్మెటివ్ అసెస్మెంట్ మార్కుల రికార్డులు విద్యాశాఖ పర్యవేక్షించాలి. కానీ, సిబ్బంది లేక తూతూ మంత్రంగా నిర్వహిస్తుండడంతో ప్రైవేటు విద్యా సంస్థల మధ్య ఉన్న పోటీ మూలంగా పదికి పది ర్యాంకులు పేరుతో 20కి 20మార్కులు వేసి బోర్డుకు పంపుతున్నారు. ఇక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నిజాయితీగా యథాతథంగా విద్యార్థుల మార్కులు పంపుతున్నారు. ఈ అంతరం పూడ్చడం కోసమని, పర్యవేక్షణ చేయలేని విద్యాశాఖ తన అసమర్థతను కప్పిపుచ్చుకునేందుకు పదో తరగతిలో ర్యాంకులు రద్దుచేసి మళ్ళీ పాత పద్ధతిలో 100 మార్కులకు పరీక్ష నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి ఒప్పించింది. దీని వల్ల అనేక రకాల వివాదాలు రానున్నాయి. ప్రాథమికంగా ఇది విద్యాహక్కు చట్టం సూచించిన 'నిరంతర సమగ్ర మూల్యాంకనం' కాన్సెప్ట్‌కు సెక్షన్ 19(1)హెచ్ నిబంధనకు పూర్తి విరుద్ధ నిర్ణయం? అనేక ఏళ్ళుగా రొటీన్ పరీక్షా విధానంలో మార్పు కోరుతూ వచ్చిన మనం, నూతన మార్పులు జీర్ణించుకోలేక, తిరిగి అశాస్త్రీయ పరీక్షా విధానం వైపు మొగ్గినట్లు అవుతుంది. తొమ్మిదవ తరగతి వరకు అనుసరించిన బోధనా విధానం, పరీక్షా విధానానికి భిన్నంగా పదవ తరగతి పరీక్ష నిర్వహించడం అవుతుంది. ఫార్మెటివ్ అసెస్మెంట్‌కు కనీస భాగస్వామ్యం లేకుండా పోతుంది? అంతేకాదు! ర్యాంకులకు బదులు మార్కులు ప్రకటించడం వల్ల తిరిగి ప్రైవేటు విద్యావ్యవస్థలో నూటికి నూరు మార్కులతో పరీక్ష వ్యాపారమయం అవుతుంది. ప్రైవేటు విద్యాసంస్థలు మధ్య అనారోగ్యకర పోటీకి దారితీస్తుంది. వీటన్నింటికంటే ఎక్కువగా ఒత్తిడి లేని సమగ్ర నిరంతర మూల్యాంకనాన్ని తిరస్కరించినట్లు అవుతుంది. ఇన్ని రకాల అడ్డంకులు అధిగమించి ఈ పది పరీక్ష జరపడం ద్వారా అదనంగా విద్యార్థులకు లభించే ప్రయోజనం ఏమీలేదు? రాష్ట్ర ప్రభుత్వం పది పరీక్షలపై పునరాలోచన జరపాలి. ఆర్భాటంగా ఒక తప్పుడు విధానం అమలుకు అవకాశం ఇవ్వడానికి బదులు తెలంగాణలోని విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థి సంఘాల అభిప్రాయాలు తీసుకొని పరీక్షా విధానాన్ని సంస్కరించాలి. విద్యాశాఖా మంత్రి కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే కనుక, ప్రజాస్వామ్య పద్ధతిలో పది పరీక్షా విధానంపై చర్చించి నిర్ణయం తీసుకోవాలి.

## సముచిత నిర్ణయాలు



స్వీయ లోటుపాట్లను సరిదిద్దుకోవటంలో న్యాయవ్యవస్థ సక్రమంగా వ్యవహరించటం లేదన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న రెండు నిర్ణయాలు ఎన్నదగి నవి. ఇప్పటికే 21 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించగా, వాటిని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొన్న మార్చి 4న ఢిల్లీలోని తన అధికార నివాసంలో భారీ యెత్తున కరెన్సీ నోట్ల కట్టలు బయటపడిన ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ లేఖ రాయటం కీలక పరిణామం. ఆ ఉదంతంపై విచారణకు నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికనూ, జస్టిస్ వర్మ ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని కూడా దానికి జతపరిచారు. అవినీతి మకిలి అంటిన న్యాయమూర్తుల్ని తొలగించటమనే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదీ,సంక్లిష్టమైనదీ. న్యాయమూర్తిపై ఆరోపణలొచ్చినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంత ర్గత విచారణ కమిటీని నియమించటం, అది ఇచ్చే నివేదికపై నిందపడిన న్యాయమూర్తి అభిప్రా యాన్ని కోరటం, ఆ తర్వాత అవసరమనుకుంటే రాజీనామా లేదా స్వచ్ఛంద పదవీ విరమణ చేయమని అడగటం రివాజుగా వస్తోంది. అందుకు నిరాకరిస్తే పార్లమెంటులో అభిశంసన తీర్మానం ద్వారా తొలగించమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేస్తారు. ఈ తీర్మానం కోసం ఇచ్చే నోటీసుపై లోక్‌సభలో కనీసం 150 మంది ఎంపీలూ, రాజ్యసభలో కనీసం 50 మందిఎంపీలూ సంతకాలు పెట్టాల్సివుంటుంది. ఆ తీర్మానాన్ని అనుమతించాలో లేదో స్పీకర్ లేదా రాజ్య సభ చైర్మన్ నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని 124, 218 అధికరణలు దుర్వర్తన లేదా అసమర్థత ఆరోపణల ఆధారంగా న్యాయమూర్తుల తొలగింపునకు అవకాశాన్నిస్తున్నాయి. అయితే ఇన్ని దశా బ్దాల్లో ఈ ప్రక్రియ కింద పదవిని కోల్పోయిన న్యాయమూర్తి ఒక్కరూ లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాగని ఫిర్యాదుల సంఖ్య తక్కువేం లేదు. 2017%-%2021 మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ 1,631 ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. అయితే అంతర్గత విచారణ ప్రక్రియ రహస్యమైనది కావటంవల్ల ఎంతమంది న్యాయమూర్తులపై విచారణ జరిగిందో, ఎందరిపై చర్యలు మొదలయ్యాయో తెలియదు. తొలిసారి 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిపై నిధుల దుర్వినియోగం విషయంలో వచ్చిన ఆరోపణల పర్యవసానంగా పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ నడిచింది. అప్పట్లో ఆయనపై వచ్చిన 14 ఆరోపణల్లో పదకొండింటికి ఆధారాలున్నాయని తేల్చారు. తీరా పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు కాంగ్రెస్ గైర్హాజర్ కావటంతో అది వీగిపోయింది. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీడీ దినకరన్‌పైనా ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న అభియోగం వచ్చింది. అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాగానే ఆయన రాజీనామా చేయటంతో అది అర్థాంతరంగా ముగిసింది. మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వీరాస్వామిపై అవినీతి కేసులో సీబీఐ చార్జిషీటు నమోదు చేసింది. కానీ విచారణ ముందుకు సాగకుండా ఆయన అన్నివిధాలా ప్రయత్నించారు. చివరకు 2010లో ఆయన మరణించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సుప్రీంకోర్టు కొలీజియం బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివరణనివ్వాలని కోరింది కూడా. కానీ ఇంతవరకూ అదేం జరగలేదు. అదే హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవినీతిపై అంతర్గత కమిటీకి ఆధారాలు లభ్యమయ్యా యన్నారు. కేసుల విచారణ పని అప్పగించటం మానే శారు. కానీ ఆయన రిటైరయ్యేవరకూ న్యాయ మూర్తిగా జీతభత్యాలు తీసుకుంటూనే వున్నారు. అందుకే అవినీతి ఆరోపణలున్న ప్రభుత్వోద్యో గులూ, రాజకీయ పక్షాల నేతల మాదిరి న్యాయమూ ర్తులపై విచారణ సాగటం లేదన్న విమర్శలుంటున్నాయి. జస్టిస్ వర్మ వ్యవహారశైలి మొదటినుంచీ అనుమానాలకు తావిచ్చేదిగావుంది. మార్చి 14%-%15 రాత్రి అగ్నిప్రమాదం జరిగినప్పుడు కొన్ని కరెన్సీ కట్టలు తగలబడినా, మిగిలినవి సురక్షతంగా వున్నాయని మొదటగా అక్కడికొచ్చిన అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు చెప్పగా... అటుపై బాగున్న కట్టలు మాయమయ్యాయి. దీనిపై జస్టిస్ వర్మ వివరణ సంతృప్తికరంగా లేకపోవటంతో వ్యవహారం అభిశంసన వరకూ వెళ్లింది. ఇప్పటికే కేసుల విచారణనుంచి ఆయన్ను తప్పించారు. నిజానికి జస్టిస్ వర్మ ఉదంతం ప్రభావంతోనే న్యాయవ్యవస్థపై నింద పడకూడదన్న ఉద్దేశంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో న్యాయమూర్తులు ఆస్తులు ప్రకటిస్తున్నా ఎవరైనా సమాచార హక్కు చట్టంకింద కోరితే తప్ప వివరాలు బహిరంగపరిచే విధానం లేదు. బ్రిటన్, కెనడాల్లోనూ అంతే. అయితే అమెరికా, దక్షిణ కొరియా, అర్జెంటీనా, రష్యాల్లో చట్టప్రకారం న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి తప్పనిసరి. ఏదేమైనా జస్టిస్ సంజీవ్ ఖన్నా తాజా నిర్ణయం పారదర్శకత దిశగా ఒక కీలకమైన ముందడుగనే చెప్పాలి. అయితే నిందపడిన న్యాయమూర్తులను లోక్‌పాల్ చట్టం కింద విచారించవచ్చునా లేదా అన్నది ఇంకా తేలాల్సేవుంది. మొత్తానికి స్వీయప్రక్షాళనకు న్యాయవ్యవస్థ నడుం బిగించటంప్రశంసనీయమైన పరిణామం.

## ఉగ్రవాదం మూలాలపై కొట్టాలి..

### శాశ్వత ప్రతినిధి ఏలూరి శ్రీనివాసరావు స్పెషల్ ఇంటర్వ్యూ

హైదరాబాద్, : మారణహోమం ఏదైనా అందరూ ముక్తకంఠంతో ఖండించాల్సిందేనని ఐక్యరాజ్యసమతి ఆర్థిక, సామాజిక మండలి శాశ్వత సభ్యుడు, తెలంగాణ వాసి ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. ఇస్లామిక్ టెర్రరిజం ప్రపంచాన్ని గడగడలాడిస్తున్నదని చెప్పారు. ఆ ఉగ్రమూలాలను పూర్తిగా నాశనం చేసేలా దెబ్బకొట్టాలని ఆయన అభిప్రాయపడ్డారు. మతం పేరిట జరిగే అరాచకాలను ఉపేక్షించకూడదని చెప్తున్న ఏలూరి శ్రీనివాసరావుతో 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక ఇంటర్వ్యూ. భారత్-పాక్ మధ్య యుద్ధవాతావరణం మొదలైంది. అంతర్జాతీయంగా ఎలాంటి ప్రభావం ఉంటుంది? ఇస్లామిక్ టెర్రరిజంతో ప్రపంచంలోని చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నాయి. అమెరికా, శ్రీలంక, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్, చైనా, ఇండియా, ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, టర్కీ, ఆఫ్రికా వంటి చాలా దేశాలు ఉగ్రవాదానికి బాధిత దేశాలే. ఉగ్రవాదాన్ని పూర్తిగా అంతరించేందుకు ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోవాలి? పాకిస్థాన్‌కు విదేశీ ఫండింగ్‌ను నిలిపివేయాలి. పాక్ ఉగ్రవాదాన్ని వదిలేసేలా అంతర్జాతీయ సంస్థలు హెచ్చరించాలి. అక్కడి ప్రభుత్వం పటిష్టంగా, ప్రజాస్వామ్యయుతంగా ఉండాలి. టర్కీ నుంచి ఉగ్రవాదాన్ని వదిలించిన ముస్తఫా కెమాల్ వంటి సంస్కర్త రావాలి. ప్రజలకు విద్యావకాశాలు కల్పించాలి. మెరుగైన వసతుల కల్పనకు ఏర్పాట్లు చేయాలి. ఉగ్రవాదులకు కశ్మీర్‌లోని కొందరు స్థానికుల మద్దతు ఉందనేది నిజమేనంటారా? అందులో వాస్తవం ఉంది. చాలామంది కశ్మీరీలు తాము ఇండియన్స్ అని చెప్పుకోరు. కశ్మీరీలు అని చెప్పుకుంటారు. అలాగని అందరూ ఉగ్రవాదులు కాదు. వారిలో కొందరు పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతు తెలపడం వల్లే అక్కడక్కడా దాడులు జరుగుతున్నాయి. జమ్ముకశ్మీర్ యువతకు ఉపాధి కల్పనకు, పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. అక్కడ పౌరులను రెచ్చగొట్టే ఇస్లామిక్ సభలను నిషేధించాలి. రెచ్చగొట్టే ఉపన్యాలపై నిఘాపెట్టాలి. ఉగ్రవాదం పట్ల సానుభూతి కలిగిన వారికి భారతీయ సంస్కృతిని అలవాటు చేయాలి. ఫలితంగా ఉగ్రవాదులకు స్థానికంగా మద్దతు తెలిపేవారి సంఖ్య క్రమంగా తగ్గుతుంది. ఒకవేళ యుద్ధం సంభవిస్తే.. ఏయే దేశాలు ఎవరికి అండగా నిలిచే అవకాశాలున్నాయి? తమ దేశాల్లో చాపకింద నీరులా విస్తరిస్తున్న ఇస్లామిక్ టెర్రరిజాన్ని అంతం చేయాలనుకుంటున్న దేశాలన్నీ ఒకటిగా నిలుస్తాయి. చైనాను కూడా ఈ ఉగ్రవాదం వణికించింది. దీంతో ముష్కరులందరినీ ఆ దేశం ఒకేసారి చంపేసింది. ప్రపంచంలోనే అత్యంత వార్ టెక్నాలజీ గల ఇజ్రాయెల్ మనకు సపోర్ట్‌గా ఉంది. ఇరాన్, ఇరాక్, టర్కీ వంటి



దేశాలు పాక్‌కు సాయం అందించే అవకాశం ఉండొచ్చు. కాకపోతే వాటిని ఇప్పటికే అమెరికా, ఇజ్రాయెల్ చావుదెబ్బ కొట్టాయి. మొత్తానికి వారం పదిరోజుల్లో ఇది ముగిసిపోవచ్చు. బలూచిస్థాన్ ప్రత్యేక దేశంగా మారే అవకాశం ఉంది. చైనా పాకిస్థాన్‌కు మద్దతుగా వస్తే.. నష్టం భారీగా ఉండొచ్చని అంతా అంచనా వేస్తున్నారు. అటువంటి పరిస్థితులు ఉన్నాయా? ఇది నిజం కాదు. పాకిస్థాన్‌కు చైనా ఇన్నాళ్లూ పరోక్షంగా సహకారం అందించినా.. ఇకనుంచి అలా కూడా చేయబోదని సమాచారం ఉంది. ఎందుకంటే అమెరికా పెట్టిన సుంకాల భారాన్ని తగ్గించుకునేందుకు ఇండియా, చైనా ఒక్కటవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌ను సమానం చేయాలంటే ఇండియా-చైనా కలిసి పనిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రపంచ ఎకానమీలో ఇండియా 5వ స్థానంలో ఉంది. ఇలాంటి సమయంలో పనికిరాని పాకిస్థాన్ గురించి ఇండియాతో గొడవ పెట్టుకునే ఆలోచన చైనాకు కూడా లేదు. పాకిస్థాన్ ప్రభుత్వం ఉగ్రవాదుల చేతుల్లో కీలుబొమ్మగా మారిందా? పాకిస్థాన్ పేరుకే ప్రజాస్వామ్యదేశం. అక్కడ సైన్యం, ఐఎస్ఐ, ఉగ్రవాదులు కలిపి నడిపిస్తున్న ప్రభుత్వమది. మనదేశ పాలనలో సైన్యం జోక్యం చేసుకోదు. పాకిస్థాన్‌లో మాత్రం సైన్యం, ఉగ్రవాదులు ప్రభుత్వాన్ని చేతుల్లోకి తీసుకొనేలా వ్యవస్థ ఉంది. మీ గురించి, యూఎన్‌లో మీ విధుల గురించి చెప్పండి మా స్వస్థలం ఖమ్మం జిల్లా. ప్రస్తుతం ఐక్యరాజ్యసమతి ఆర్థిక, సామాజిక మండలి శాశ్వత సభ్యుడిగా ఉన్నాను. యూఎన్‌వోకు ఇండియా నుంచి ఒకరు రిప్రజెంట్ చేస్తుంటారు. వారిని ఇండియా యూఎన్ పర్మినెంట్ మెంబర్ అని పిలుస్తారు. ఎకానమిక్ అండ్ సోషల్ కౌన్సిల్‌కు మేము ఎన్జీవోల ద్వారా వెళ్లాం. నేను ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ కల్చర్ అండ్ డిప్లొమాటిక్ రిలేషన్స్ అనే ఎన్జీవోకు సెక్రటరీ జనరల్‌గా, యూఎన్‌కు పర్మినెంట్ రిప్రజెంటేటివ్‌గా ఉన్నాను. ఇటీవల ఇంటర్నేషనల్ పోలీస్ కమిషన్ గ్లోబల్ కమాండ్ ఇంటర్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్‌లో ఐపీసీ బ్రిగేడియర్ జనరల్ టెరిటరీ కమాండర్‌గా నియమించారు. దాని ప్రధాన కార్యాలయం పిలిప్పీన్స్ రాజధాని మనీలాలో ఉంది.

## కశ్మీర్ వివాదం పాక్‌కు యమపాశం

యాభై మూడేండ్ల క్రితం పాకిస్థాన్ చిత్తుచిత్తుగా ఓడిన 1971 యుద్ధానికి, రెండు దాయాది దేశాల మధ్య ప్రస్తుత ఘర్షణకు తేడాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు పూర్తిస్థాయి యుద్ధంగా రూపుదిద్దుకుంటున్న 2025 వేసవి పోరు మాదిరిగా అప్పటి యుద్ధం పూర్తిగా కశ్మీర్ వివాదం నుంచి రాజుకోలేదు. అందుకే దాన్ని చాలా మంది బంగ్లాదేశ్ యుద్ధం అంటారు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ మొదలుపెట్టిన దాడుల్లో పాకిస్థాన్ మూణ్ణాళ్లకే చతికిలబడే పరిస్థితి వచ్చింది. చేవలేక పోయినా దుర్మార్గపు ఎత్తుగడలకు పాల్పడి పాకిస్తాన్ ఈ దుస్థితిని తనంతట తానే ఆహ్వానించింది. కేవలం మతం ఆధారంగా, ఇంకా చెప్పాలంటే భారత ఉపఖండంలో మతాన్ని జాతిగా వర్ణించి, వాదించి పుట్టిన దుందుడుకు దేశం పాకిస్థాన్. తన ఉనికికి పునాదిగా ప్రకటించుకున్న మతానికి కూడా గౌరవం ఇవ్వకుండా తూర్పు పాకిస్థాన్ (తూర్పు బెంగాల్) లోని బెంగాలీ ముస్లింలపై భాషా వివక్షతో 'పశ్చిమ పాకిస్తాన్ నాయకత్వం' క్రూరంగా వ్యవహరించింది. ఫలితం పాక్ ఎడమ భుజం తూర్పు పాకిస్థాన్ లేదా తూర్పు బెంగాల్ పాకిస్థాన్ శరీరం నుంచి తెగిపోయి బంగ్లాదేశ్‌గా అవతరించింది. రెండు అగ్రరాజ్యాల కనుసన్నల్లో నడిచిన ప్రచ్ఛన్న యుద్ధ ప్రపంచంలో రెండు భారత ఉపఖండ దేశాల మధ్య చివరగా జరిగిందే 1971 యుద్ధం. పుట్టినప్పటి నుంచీ ప్రచ్ఛన్న యుద్ధాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న విఫల రాజ్యం పాకిస్థాన్. ఎవరి మాటా వినని 'రోగ్ స్టేట్'గా ప్రసిద్ధికెక్కింది ఈ సైనిక దేశం. మొదటి నుంచీ తన జనాభా నిష్పత్తికి అసమాన రీతిలో ఎక్కువ సైన్యాన్ని పెంచి పోషిస్తూ వస్తున్న పాక్‌లో దాని వల్ల సైన్యం, రాజకీయ నాయకులు, మతతత్వ శక్తులకే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదనే వాస్తవం ప్రపంచానికి తెలుసు. 1971 యుద్ధం నాటికే భారత్ అన్ని రంగాల్లో ఆధిపత్యం ప్రదర్శించడంతో ఆ ఏడాది వేసవిలో కేవలం 13 రోజులకే పాకిస్థాన్ సైన్యం భారత సేనలకు లొంగిపోయింది. అయితే అప్పటి నుంచీ కేవలం సైనిక బలగంతో, ఒక అగ్రదేశం, కొన్ని ఆసియా, పాశ్చాత్య దేశాల తోడ్పాటుతో ఎలాగైనా పూర్తిస్థాయి యుద్ధం చేయకుండానే అడ్డదారుల్లో ఇండియాను నిరంతరం గాయాలతో బలహీనం చేయాలని, 1947, 1965 యుద్ధాల్లో ఓటములకు ప్రతీకారం



తీర్చుకోవాలని పాక్ అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పటికీ అమలవుతూనే ఉన్నాయి. కొన్ని ధూర్త శక్తులకు పాక్ భూభాగంలో శిక్షణ ఇచ్చి, కశ్మీర్‌లో ఉగ్రవాద చర్యలకు పాల్పడడానికి అక్కడి సైనికప్రజా ప్రభుత్వాలు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాల ఫలితమే ప్రస్తుత యుద్ధం.తన భూభాగంలో శిక్షణ పొందిన ఉగ్రవాదులతో పహల్గాం ఊచకోతలో 26 మందిని పొట్టనపెట్టుకున్న పాకిస్తాన్ ఆపరేషన్ సిందూర్‌తో విజయవంతంగా బుద్ధిచెప్పిన భారత సైనిక దళాలతో తల పడడానికి ప్రయత్నించడం దుస్సాహసం. దాదాపు 54 సంవత్సరాల తర్వాత జరుగుతున్న తాజా పూర్తిస్థాయి యుద్ధంలో పాకిస్థాన్ ఎవరూ ఊహించని విధంగా అన్నిచోట్లా ఓటములను, ఎదురుదెబ్బలను ఎదుర్కొంటున్నది. ఈ ఐదున్నర దశాబ్దాల్లో రక్షణపరంగా ఇండి యా తన వైమానిక దళం సహా యావత్తు రక్షణ వ్యవస్థను, సైనిక పాటవాన్ని ఎన్నో రెట్లు పెంచుకుందని గత మూడు రోజులుగా సాగుతున్న పోరాటం రుజువు చేస్తున్నది. కొద్ది రోజుల్లోనే భారత సేనలకు తిరుగులేని విజయాలు సొంతమవ్వడంతో ఎక్కడ చూసినా 'భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టం' గురించే చర్చ జరుగుతోంది. కొన్నేళ్ల క్రితం దేశవ్యాప్తంగా భారీ వరదలు, కోలుకోలేని ఆర్థిక సంక్షోభం ఫలితంగా పాక్ ప్రజలు కనీసం గోధుమ పిండి, పాలు కొనుగోలు చేయలేని స్థితికి చేరుకున్నారు. దశాబ్దాల రాజకీయ అస్థిరత అలాగే కొనసాగుతోంది. చాలాకాలంగా బద్ధ శత్రువులైన పాకిస్థాన్ ముస్లింలీగ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీలతో 2024 మార్చిలో ఏర్పడిన సంకీర్ణ సర్కారు ఇస్లామాబాద్‌లో కొలువుతీరిన అత్యంత బలహీన ప్రభుత్వం. మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌ను పాక్ ఆర్మీ సాయంతో వేటాడడం ఒక పని అయితే, ఇండియాను పూర్తిస్థాయి యుద్ధంతో కాకుండా ఉగ్రవాద తండాలతో కశ్మీర్‌లో గాయపరచడం ప్రధాని షాబాజ్ ఫరీఫ్ సర్కారు అనుసరిస్తున్న ద్విముఖ వ్యూహం చివరికి ఇండియాతో యుద్ధంలో ఘోర పరాజయం పాలయ్యే దుస్థితికి తీసుకొచ్చింది. మతానికి ఉగ్రవాదం అనే విషాన్ని జోడించి కశ్మీర్ పేరుతో పన్నిన పాక్ పన్నాగానికి ఇక శాశ్వతంగా నూకలు చెల్లాయని మన కళ్ల ముందే రుజువవుతున్నది. ప్రస్తుత పాక్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ కిందటి నెల 16న రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగిన ప్రవాస పాకిస్తానీయుల సమావేశంలో రెచ్చిపోయి మాట్లాడినప్పుడే రెండు దేశాల మధ్య యుద్ధం తప్పదనే అనుమానం మొదలైంది. పాకిస్థాన్‌లో మతాన్ని బాహాటంగా, తన స్వార్థం కోసం వాడుకున్న నాటి సైనిక పాలకుడు జనరల్ జియా ఉల్‌హక్ మాదిరిగానే ఇండియా నుంచి వచ్చిన కరుడుకట్టిన పంజాబీ ముస్లిం కుటుంబం నుంచి ఎదిగిన అసీం మునీర్ ఆరడుగులు ముందుకేసి ఈ ఏడాది ఏప్రిల్ సమావేశంలో మతం పేరిట రెచ్చగొట్టే ప్రసంగం చేశారు. 'కశ్మీర్ పాకిస్థాన్‌కు ముఖ్యమైన రక్త నాళం (జుగులర్ వీన్). దాన్ని కాపాడుకుంటాం. కశ్మీరీలకు వారి పోరాటంలో అండగా నిలుస్తాం' అని మునీర్ ప్రకటించడం సంచలనం సృష్టించింది. అంతటితో ఆగకుండా, 'ఇస్లాంకు ప్రాణప్రద లక్ష్యమైన కల్మా ఆధారంగా మొదటి ఇస్లామిక్

## ఎయిడ్స్ నివారణ పై అవగాహన సదస్సు.

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు అవగాహన.

-ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు. వీధి నాటకం ద్వారా కార్యక్రమం.

-ధర్మవరం లో వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం.

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ.



ధర్మవరం రూరల్ **మే 10 , :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సరోజమ్మ కళా బృందం తో వీధి నాటకముల ద్వారా హెచ్.ఐ.వి, ఎయిడ్స్ పై అవగాహనకార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా శనివారం ధర్మవరం మండల కేంద్రం లోని ప్రధాన మార్కెట్ సర్కిల్ నందు వీది నాటకము ద్వారా హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి,కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి,ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలలో సరోజమ్మ కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో ధర్మవరం వైద్యాధికారి డా. పి.నజీర్ ఐసిటిసి కౌన్సెలర్ వై.వనమాల ల్యాబ్ టెక్నీషియన్ ఎస్.భార్గవి శక్తి మైత్రి మహిళా సంఘం పి.యూ ధర్మవరం ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్,ఓ.ఆర్.డబ్ల్యూ త్రివేణి లక్ష్మీ కవిత సరస్వతి గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్న కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోంది

ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో గొప్ప హృదయంతో స్పందిస్తున్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

8మందికి లక్షా 93వేల రూపాయల చెక్కుల పంపిణీ



ధర్మవరం : అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలను సీఎంఆర్ఎఫ్ ఆదుకుంటోందని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. పట్టణానికి చెందిన 8మందికి లక్షా 93వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తోందన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన ఆరోగ్య శ్రీ బిల్లులను కూడా చంద్రబాబు నాయకత్వంలోనే ప్రభుత్వం చెల్లించిందన్నారు. ఇటు ఆరోగ్య శ్రీ వర్తించక ప్రైవేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం అందిస్తున్నారన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో మంచి మనసుతో స్పందిస్తున్నారని శ్రీరామ్ అన్నారు. పార్టీలకతీతంగా సాయం అందిస్తున్న గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అని కొనియాడారు...

## యుద్ధ భయం నేపథ్యంలో అప్రమత్తత అత్యావశ్యకం

పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 'ఆల్ ఔట్ డిఫెన్స్' పుస్తకావిష్కరణ

యుద్ధ సమయాల్లో ప్రజలకు రక్షణపై అవగాహన కలిగించేలా పుస్తకం



భీమవరం, : "యుద్ధ భయాందోళనల మధ్య నిరాయుధ ప్రజలను రక్షించాల్సిన బాధ్యత మనందరిది. తగిన సమాచారం, సరైన సమయంలో సరైన చర్యలు తీసుకోవడమే ప్రజల ప్రాణాలను కాపాడగల మార్గం," అని జిల్లా కలెక్టర్ చడలవాడ నాగరాణి అన్నారు. శనివారం భీమవరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 'ఆల్ ఔట్ డిఫెన్స్' అనే పౌర రక్షణ హ్యాండ్ బుక్ ను నాగరాణి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీన్ అస్మి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం సివిల్ డిఫెన్స్ మంత్రిత్వ శాఖ రూపొందించిన ఈ 29 పుటల పుస్తకంలో యుద్ధ పరిస్థితులలో సాధారణ పౌరులు అనుసరించవలసిన ప్రామాణిక ప్రక్రియలు వివరించబడ్డాయి. శత్రు దాడులు, బాంబు దాడులు, భారీ ఆయుధాల వాడకం సమయంలో ఎలా స్పందించాలి అనే విషయాలు ఇందులో సులభంగా అర్థమయ్యేలా వివరించారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ, "ప్రతి పౌరుడూ ఈ పుస్తకాన్ని చదివి, అందులో పేర్కొన్న సూచనలు పాటించాల్సిన అవసరం ఉంది. అవగాహన కలిగిన వ్యక్తి మాత్రమే తనను తాను, ఇతరులను రక్షించగలడు," అన్నారు.ఈ కార్యక్రమ విజయవంతానికి ప్రధాన కారకుడిగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కుమరేశన్ నిలిచారు. పుస్తక ముద్రణ, పంపిణీ వ్యవస్థను సమర్థంగా సమన్వయం చేశారు. జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ద్వారా ప్రతి ఇంటికీ ఈ పుస్తకం అందేలా చర్యలు చేపట్టారు.ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఈ కార్యక్రమాన్ని ప్రశంసిస్తూ, పౌర రక్షణపై జిల్లాలో చేపట్టిన ఈ చర్యలకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా భీమవరంలో నిర్వహించిన భారీ అవగాహన ర్యాలీ ఆలూరి సీతారామరాజు విగ్రహం నుంచి రతన్ టాటా విగ్రహం వరకు జరిగింది. కేంద్ర ఉక్కు , భారీ పరిశ్రమల సహాయమంత్రి బీఆర్ఎస్ వర్మ ర్యాలీకి నాయకత్వం వహించారు. జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డ్రెస్ తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ ఒమేగా సీఈవో...



హైదరాబాద్, : మాదకద్రవ్యాలను అరికట్టాలి అని చెప్పడంలో వైద్య శాఖ కానీ, వైద్య శాఖలో అటు ప్రభుత్వంలో, కానీ ఇటు ప్రైవేటు లో కానీ పని చేసేవారు చెప్పడంలో ముందుంటారు. అలాంటిది అందులోను ఒక మహిళ డ్రగ్స్ తీసుకుంటూ పోలీసులకు రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన మహిళా డాక్టర్, ఒమేగా హాస్పిటల్ సీఈవో చిగురుపాటి నమ్రత. ముంబైకి చెందిన వంశ్ టక్కర్ అనే స్మగ్లర్ నుంచి కొకైన్ కొనుగోలు చేస్తూ.. తన నివాసం షేక్‌పేట్‌లోని అపర్ణ వన్ అపార్ట్‌మెంట్‌లో దొరికిన చిగురుపాటి నమ్రత. వంశ్ టక్కర్‌కు రూ.5 లక్షలు ఆన్‌లైన్ ద్వారా పంపి 53 గ్రాముల కొకైన్ ఆర్డర్ ఇచ్చిన చిగురుపాటి నమ్రత. విశ్వసనీయ సమాచారంతో నమ్రత కొకైన్ తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న రాయదుర్గం పోలీసులు. ఆమెపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పరిశ్రమలు ఏర్పాటు చేసి ప్రతి ఇంటి నుంచి ఒకరు ఉద్యోగి ఉండేలా చూస్తా.. ఎమ్మెల్యే అమిలినేని

మౌళిక సదుపాయలు కల్పించి

ఇండస్ట్రియల్ పార్కు అభివృద్ధి చేస్తాం

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసమే

ఎం ఎస్ ఎం ఈ పార్కు..

అమర జవాన్ మురళి నాయక్ ఘన నివాళి అర్పించిన

ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు

వీర జవాన్ కుటుంబానికి ఒక నెల వేతనం 1.75 లక్షలు

అందిస్తా ఎమ్మెల్యే అమిలినేని



కళ్యాణదుర్గం : భారత ఆర్మీ జవాన్ మన సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లితాండా వాసి మురళి నాయక్ వీరమరణం పొందడం జరిగింది.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ నాయకులు.భారతదేశ రక్షణలో అసువులు బాసిన వీర జవాన్ కుటుంబానికి నా వంతుగా ఒక నెల వేతనం 1.75 లక్షల రూపాయలు అందిస్తానని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తెలిపారు,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్తగా తయారు చేయాలన్న ఉద్దేశ్యంతో ఎం ఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నారని అందులో భాగంగా మన అనంతపురం జిల్లాలో మన కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం వద్ద మొదటి ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని చిన్న పరిశ్రమలు నిర్మించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు... నేడు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం తిమ్మసముద్రం వద్ద ఏపీఐఐసీ భూముల్లో ఏం ఎస్ ఏం ఈ పార్కుకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , టీడీపీ నాయకులు, పరిశ్రమల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు భూమిపూజ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటు కోసం ఇక్కడ భూముల్లో 50 ఎకరాల్లో చిన్న పరిశ్రమల కోసం కేటాయించారని, అందులో మౌళిక సదుపాయల కల్పన కోసం ఇప్పటికే 7 కోట్ల రూపాయల నిధులు కూడా మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తారని తెలిపారు.. కళ్యాణదుర్గం ప్రాంతానికి రాష్ట్ర ప్రభుత్వం టమోటా, మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు 20 కోట్లతో మంజూరయ్యాయని, చిన్న పరిశ్రమల ఏర్పాటులో మహిళలు ముందుండాలని, వారికి ఇక్కడ స్థలం కోసం సబ్సిడీ కూడా వస్తుందని, వారు ఏ పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నారో ముందుగా నిర్ణయించుకుని ముందుకు నడవలన్నారు.. ఇప్పటికే ఆస్ట్రో బేస్ స్పేస్ డిఫెన్స్ అకాడమికి 25 ఎకరాలు కూడా కేటాయించారని వారు 35 కోట్లు వెచ్చించనున్నారని, ఇంకా మరెన్నో పరిశ్రమలు వస్తాయని తద్వారా ఇక్కడి రైతులకు, ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశలు పెరుగుతాయని ఎమ్మెల్యే అమిలినేని అన్నారు కార్యక్రమంలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సువాన సోని, ఆస్ట్రో బేస్ స్పేస్ ట్రైనింగ్ సెంటర్ డైరెక్టర్ దేవకుమార్, ఆర్డీఓ వసంత్ బాబు, సీనియర్ నాయకుడు మోరెపల్లి మల్లికార్జున, కర్లకుంట రామాంజనేయులు, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ వైపీ రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ వెంకటేషులు, శివన్న, టీఆర్ తిప్పేస్వామి, పాలబండ్ల శ్రీరాములు, శర్మాస్, రాష్ట్ర రైతు కార్యదర్శి అమిలినేని లక్ష్మీనారాయణ, జడ్పీటీసీ ప్రభావతమ్మ, సింగిల్ విండో అధ్యక్షులు మల్లిపల్లి నారాయణ, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్ కుబేర్ యాదవ్, మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ డీకే రామాంజనేయులు, మాజీ జడ్పీటీసీ కొల్లాపురప్ప, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గౌని శ్రీనివాసులు రెడ్డి, దండా వెంకటేషులు, గాజుల శ్రీరాములు, గురుప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు కుమార్, తిమ్మరాజు, సురేంద్ర, నగేష్ యాదవ్, కామక్కపల్లి నాగరాజు, చంద్రమోహన్, షామీర్, రామ్మోహన్ యాదవ్, తలారి సత్తి, ఊటంకి రామాంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు..

## దేశ ప్రజలకు హాని కలగకూడదు....

# చెన్నకేశవా... నీ దయ చూపవయ్యా...!!


-చెన్నకేశవా...! దేశాన్ని కాపాడవయ్యా...!!

-బ్రహ్మ రథోత్సవంలో.... మంత్రి ప్రత్యేక పూజలు.

-నరేంద్ర మోడీకి సంఘీభావంగా, త్రివిధ దళాలకు విజయం చేకూరాలి.

-మడుగు తీరును భక్తి పూర్వకంగా లాగిన మంత్రి సత్య కుమార్ యాదవ్.

-పాల్గొన్న మంత్రి సత్య కుమార్, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్ రెడ్డి.





ధర్మవరం రూరల్ : ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య, దేశ రక్షణ కోసం త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు. ఈ సంక్షోభ సమయంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి సంఘీభావంగా మరియు త్రివిధ దళాలకు విజయము చేకూరాలని, దేశ ప్రజలు హాని చెందకూడదని ఆకాంక్షిస్తూ, ధర్మవరం పట్టణంలోని ప్రాచీనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమంలో ధర్మవరం అభివృద్ధికి కంకణబద్ధులైన మంత్రి సత్యకుమార్ యాదవ్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలసి పాల్గొన్నారు. శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోరథోత్సవంలో భాగంగా, మంత్రి మరియు చిలకం మధుసూదన్ రెడ్డి భక్తులతో కలిసి మడుగు తేరును భక్తిపూర్వకంగా లాగారు. అనంతరం స్వామివారి దర్శనం చేసుకొని దేశ హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మంత్రి కి తీర్థప్రసాదాలను అందజేశారు. భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు ప్రజలతో మమేకమయ్యారు. ఉత్సవ ప్రాంగణం భక్తుల సందడి, స్వామివారి నామస్మరణతో ఉల్లాస భరితంగా మారింది. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ....... ప్రపంచానికి భారత్ శాంతి సందేశం పంపే దేశం. కానీ దేశానికి కీడు చేస్తే మన సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది. మోదీ నాయకత్వంలో భారత్ విజయం సాధించటం ఖాయం. మనం ఐక్యంగా త్రివిధ దళాలకు మద్దతుగా నిలవాలి. స్వామివారి ఆశీస్సులతో దేశ ప్రజలకు శాంతి, సుభిక్షం చేకూరాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, ఆర్డీవో మహేష్, డీఎస్పీ హేమంత్ కుమార్, కమిటీ చైర్మన్ సి.ఎన్.బి జగదీష్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ, అంబటి సతీష్, రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్, కృష్ణాపురం జమీర్, డోలా రాజారెడ్డి, పోతుకుంట రాజు, చంద్రమౌళి, వీరనారప్ప, కావేటి మల్లికార్జున, చిన్న లింగమయ్య, పోతులయ్య, గంగాధర, కుంచేపు నారప్ప, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ, చిగిచెర్ల ఆదినారాయణ, భక్తవత్సల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమోహన్ క్రికెట్ అభివృద్ధికి విశేష కృషి

క్రీడా స్ఫూర్తితో ఆడండి

చంద్ర పేరు మీద రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నీ

మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్



అనంతపురం: అనంతపురం జిల్లాలో క్రికెట్ అభివృద్ధి కోసం సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ విశేషంగా కృషి చేశారని ఎందరో యువ క్రికెటర్లను తయారుచేసి ప్రోత్సహించారని నేటి యువ క్రికెటర్లకు చంద్రమోహన్ స్ఫూర్తినిస్తాడని మచ్చా రామలింగారెడ్డి అధ్యక్షులు వెటర్న్ క్రికెట్ అసోసియేషన్ మాజీ మేనేజర్ ఆంధ్ర



మహిళా క్రికెట్ ఆపరేషన్స్ అన్నారు అనంతపురం నగరంలోని ఆర్డీటి స్టేడియం నందు సీనియర్ క్రికెటర్ చంద్రమోహన్ మెమోరియల్ క్రికెట్ టీ20 టోర్నమెంట్ ని శనివారం ఉదయం ప్రారంభ సమావేశం జరిగింది ఈ సమావేశానికి భీమలింగారెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి అధ్యక్షత వహించారు ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మచ్చ రామలింగారెడ్డి మాట్లాడుతూ చంద్ర పేరు మీద రాబోవు రోజుల్లో ఆయన మిత్రులుగా ఒక రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని అందులో చంద్రతో కలిసిన ఆడిన క్రికెటర్లు అందరినీ కూడా ఆహ్వానిస్తామని పెద్ద ఎత్తున టోర్నమెంట్ నిర్వహించి జిల్లా ఖ్యాతి పెంచుతామని మచ్చ అన్నారు టోర్నమెంట్ లో పాల్గొనే క్రికెట్ జట్లు క్రీడా స్ఫూర్తితో ఆడి గెలుపు ఓటములను సమానంగా తీసుకొని క్రికెట్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు చంద్రమోహన్ పేరు మీద క్రికెట్ టోర్నమెంట్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహించడం అభినందనీయమని చంద్రమోహన్ క్రికెట్ అభివృద్ధి కోసం చేసిన కృషి సేవ వెలకట్టలేనిదని నిత్యం క్రికెట్ అభివృద్ధి కోసం జిల్లా క్రికెట్లో నిధులను లేని సమయంలో పని చేసిన వ్యక్తి అని మచ్చ అన్నారు తాను కార్యదర్శిగా ఉండగా తనకు అన్ని విధాలుగా అండగా ఉంటూ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో 1990 లోనే క్రికెట్ టోర్నమెంట్ లో నిర్వహించి ప్రోత్సహించడం జరిగిందని అందులో చంద్రమోహన్ పాత్ర వేలకట్టలేనిదని మచ్చ రామలింగారెడ్డి గుర్తు చేసుకున్నారు సీనియర్ క్రికెటర్ స్వర్గీయులు ఎస్. చంద్రమోహన్ జ్ఞాపకార్థం అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆర్డీటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న సీనియర్ టి20 మ్యాచ్ లు ఆర్డీటీ క్రీడా మైదానంలో అట్టహాసంగా ప్రారంభమై రసవత్తంగా మొదటి రోజు మ్యాచ్ లు జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం ఏసిఏ మహిళా క్రికెట్ ఆపరేషన్ మాజీ మేనేజర్ జిల్లా క్రికెట్ మాజీ కార్యదర్శి, మాజీ మహిళా క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్ మచ్చా రామలింగారెడ్డి పాల్గొన్నారు. టోర్నమెంట్ ప్రారంభానికి ముందు సీనియర్ క్రికెటర్లు మచ్చా రామలింగారెడ్డి, భీమలింగారెడ్డి, వెంకటేష్, మురళి స్వర్గీయ చంద్రమోహన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ ఈ జిల్లాలో రంజీ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులగా ఉన్న వారికి అప్పట్లో చంద్రమోహన్ ఎంతో మేలు చేశారని తెలిపారు. ఆలాగే చంద్రమోహన్ చనిపోయే వరకు క్రికెట్ కు సేవాలందిచరని ఎస్.కె.యూనివర్సిటీ క్రికెట్ సెలక్షన్ ఛైర్మన్ గా జిల్లాలో ఎంతోమందిని యూనివర్సిటీ ఆడించారని కొనియాడారు అనంతరం మచ్చా రామలింగారెడ్డి టాస్ వేసి బ్యాటింగ్ చేసిమ్యాచ్ ను లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు యుగంధర్ రెడ్డి, విజయరాజు, నరేష్, బొమ్మన్న తదితరులు పాల్గొన్నారు

## మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు లక్ష్యం : మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి..



నెల్లూరు : నగరంలోని 52 వ డివిజన్ లో బీసీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనకు డివిజన్ ప్రజలు, నాయకులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం కుట్టు శిక్షకులను వివరాలు అడిగి మంత్రి తెలుసుకున్నారు.. మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని..మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు..జిల్లాలో 4967 మందికి మిషన్ లు ఇవ్వటం తో పాటు శిక్షణఇప్పిస్తున్నామని, వృత్తిలో నైపుణ్యత పెంచేందుకోసం రోజుకి రెండు షిఫ్టుల్లో 72 మందికి ట్రైనింగ్ ఇస్తున్నామని అందులో ఒక్కొక్కరిపై 21700 రూపాయలను ప్రభుత్వం వెచ్చిచ్చిందని తెలిపారు..10 కోట్ల 80 లక్షల రూపాయలు కుట్టు మిషన్ లు ,శిక్షణకు నెల్లూరు జిల్లాకు కేటాయించమన్నారు..ఎంఎస్ ఎం ఈ నడుపుతున్న రమాదేవి ఆర్గనైజేషన్ ని హైదరాబాద్ లో పరిశీలించనాని..54 వ డివిజన్ లో 12 కోట్లతో ఎంఎస్ ఎం ఈ పార్కు భవనం కడుతున్నామన్నారు..26 యూనిట్లలో 100 మందికి అవకాశం కల్పిస్తామని..పరిశ్రమలు వస్తేనే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకొంటుంది అని ఈ సందర్భంగా తెలిపారు.. ఈ కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు.. టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి.. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి కార్పొరేటర్ అస్మమోయినుద్దీన్ ప్రెసిడెంట్ వెంకయ్య యాదవ్ .. మైనారిటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇక్బాల్..జనరల్ సెక్రటరీ పాశమోహిద్దీన్ సుధీర్.. టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఓ వైపు ఉప్పొంగే గర్వం.. మరోవైపు గుండెలు పగిలే బాధ

జవాన్ మురళీనాయక్ మరణం

దేశంలో అందర్నీ కలచివేసింది

ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ స్పందన

మురళీ కుటుంబానికి పరామర్శ..

2లక్షల రూపాయల సాయం

నేటి తరం యువతకు మురళీనాయక్ స్ఫూర్తిగా

నిలుస్తారన్న సునీత, శ్రీరామ్





గోరంట్ల : ఓ వైపు ఉప్పొంగే గర్వం.. మరోవైపు గుండెలు పగిలే బాధ.. ప్రస్తుతం జవాన్ మురళీ నాయక్ మరణం ద్వారా కనిపిస్తున్న సందర్భాలు ఇవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇండియా-పాక్ యుద్ధం నేపథ్యంలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను వారు పరామర్శించారు. శనివారం సాయంత్రం గోరంట్ల మండలం కల్లితాండాకు సునీత, శ్రీరామ్ వెళ్లి మురళీ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు. అక్కడ గుండెలు పగిలేలా రోదిస్తున్న మురళీ తల్లిదండ్రులను వారు ఓదార్చారు. మురళీ తల్లి మాట్లాడలేని పరిస్థితుల్లో ఉండగా.. తండ్రితో మాట్లాడారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి 2లక్షల రూపాయల సాయం అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ జవాన్ మురళీ నాయక్ తన మరణంతో దేశానికే కీర్తి తెచ్చాడని.. ఆయన ధైర్య సాహసాల గురించి అంతా చెప్పుకునే స్థాయికి వెళ్లాడన్నారు. ఒక సైనికుడికి ఎన్ని అవార్డులు, రివార్డులు వచ్చినా.. వీరమరణం కంటే గొప్ప అవార్డు లేదన్నారు. ఇండియా-పాకిస్థాన్ యుద్ధంలో మన దేశానికి రక్షణ కవచంలా నిలబడి ప్రాణాలు అర్పించి మురళీ ఉన్నత శిఖరాల్లో నిలిచాడన్నారు. అయితే ఉన్న కొడుకుని పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల ఆవేదనను ఎవరూ తీర్చలేమని.. మురళీ ఆత్మకు శాంతి కలిగేలా యావత్ భారతావని కోరుకుంటోందన్నారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలు అర్పించడం గర్వకారణమని.. అయితే అదే సందర్భంగా తల్లిదండ్రులను చూస్తే వర్ణించలేని బాధ గుండెలకు తగులుతోందన్నారు. 25సంవత్సరాలకే తన ప్రాణాన్ని దేశానికి అర్పించడం అన్నది ఎంతో గర్వకారణమన్నారు. మురళీ తండ్రి కూడా తన కొడుకు దేశం కోసం ప్రాణాలు అర్పించాడని గర్వంగా చెబుతున్నారని.. కానీ అదే సందర్భంలో ఉన్న ఒక్క కొడుకును కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మురళీ మరణం దేశంలో యువతకు స్ఫూర్తిదాయకమని.. అల్లరచిల్లరగా, బాధ్యత లేకుండా తిరుగుతున్న వారు మురళీ త్యాగాన్ని, ధైర్య సాహసాలను చూసి ఎంతో నేర్చుకోవాలన్నారు. మురళీ కుటుంబానికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందన్నారు.

## ఆర్డీటీకి అన్నివిధాలా అండగా ఉంటాం.

-పేదల కోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న ఆర్డిటి సంస్థ ను అన్ని విధాలుగా ఆదుకుంటాం.

-కేంద్ర హోం మంత్రికి రాసిన లేఖ ఎఫ్ సి ఆర్ ఏ రిజిస్ట్రేషన్

పునరుద్ధరణ కోసం ఆర్డిటి సంస్థ కు మద్దతుగా విజ్ఞప్తి చేశా.

మంత్రి సత్యకుమార్ యాదవ్.



ధర్మవరం రూరల్ : రాజకీయాలకు అతీతంగా ఆర్‌డీటీ సేవలు స్ఫూర్తిదాయకం అని, పేదప్రజల కోసం సేవాకార్యక్రమాలు చేస్తున్న ఆర్డీటీ సంస్థకు అన్ని విధాలా అండగా ఉంటానని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ , మంత్రి పయ్యావుల కేశవ్ తో కలసి అనంతపురంలో ఆర్‌డీటీ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్‌డీటీ సంస్థ గత కొన్నేళ్లుగా అందిస్తున్న సేవలపై విశదంగా చర్చించారు. కరువు, పేదరికం ప్రభావిత ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, పారిశుద్ధ్యం, మహిళల సాధికారత, ఇళ్ల నిర్మాణం వంటి అనేక రంగాల్లో ఆర్‌డీటీ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రశంసించారు. రాజకీయాలకు అతీతంగా ఈ సేవలు కొనసాగుతుండడం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి ఇటీవల కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాసిన లేఖ విషయాన్ని గుర్తుచేశారు. ఆ లేఖలో ఎఫ్‌సీఆర్ఏ రిజిస్ట్రేషన్ పునరుద్ధరణ కోసం ఆర్‌డీటీ సంస్థకు మద్దతుగా విజ్ఞప్తి చేసిన విషయాన్ని వివరించారు. ముఖ్యంగా ఆర్‌డీటీ సంస్థను "ప్రైయర్ అప్రూవల్ కేటగిరీ" నుంచి తొలగించాల్సిన అవసరాన్ని కూడా ఆ లేఖలో పేర్కొన్నట్లు చెప్పారు. ఎఫ్‌సీఆర్ఏ అనుమతుల కొరకు అవసరమైన అన్ని పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి త్వరితగతిన పంపించాలని మాంచో ఫెర్రర్ మంత్రులు కోరారు. ప్రజాసంక్షేమానికి ఉపయోగపడే పనులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు.

## పారిశ్రామికాభివృద్దే మా ప్రభుత్వ లక్ష్యం -మంత్రి నారాయణ .



నెల్లూరు : రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం వేగంగా చర్యలు చేపడుతోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు . .పరిశ్రమలు స్థాపించే వారికి అన్ని రకాల వసతుల కల్పిస్తామన్నారు .స్థలం సమస్య తలెత్తకుండా ఒకే కాంప్లెక్స్ లో క్లస్టర్ లు, యూనిట్లు నెలకొల్పేందుకు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు .నెల్లూరు భగత్ సింగ్ కాలనిలో 12 కోట్లతో ప్రయోగాత్మకంగా నిర్మించనున్న ఎంఎస్ ఎం ఈ ప్లాటెడ్ ఫ్యాక్టరీ షెడ్ కు శనివారం సాయంత్రం మంత్రి నారాయణ శంఖుస్థాపన చేసారు .ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతా ఈ ప్రాంతంలోనే 1400 కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు .భగత్ సింగ్ కాలనీ వాసుల ఆనందానికి అవధుల్లేవన్నారు .రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం గా సీఎం చంద్రబాబు నాయుడు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ప్రతీ ఇంటి నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని చెప్పారు .పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం నిర్ణయించారన్నారు .అన్ని నియోజక వర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ,రాష్ట్రం లోనే మొదటిసారిగా నెల్లూరు సిటీలో ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ కి శంఖుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు .ఇలాంటి షెడ్ లతో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు .పరిశ్రమలు నెలకొల్పాలంటే ఎక్కువ స్థలం ,ఫ్యాక్టరీకి అవసరమైన నీరు, విద్యుత్... ఇలా ఎన్నో రకాల సదుపాయాలు కల్పించాలసి ఉంటుందన్నారు .భూమి దొరకకుంటే ఫ్యాక్టరీలు పెట్టేందుకు అవకాశం ఉండదని ,భూమి కావాలంటే టౌన్ లకు దూరంగా ఏదొక పల్లెటూరు కు దగ్గరగా వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు .ఒక ఫ్యాక్టరీనో లేదా చిన్న కంపెనీయో స్థాపించాలంటే పట్టణాల్లో ఎక్కడా స్థలం కనబడదని తెలిపారు . అసమస్యకు పులుస్టాప్ పెట్టేందుకు పట్టణాల్లో యూనిట్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు .ఉద్యోగాలు చేసే వారికి కంపెనీలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేసిందన్నారు . అందులోంచి వచ్చిందే ఈ ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ షెడ్ ల ఏర్పాటని అన్నారు .ఫ్లోటెడ్ షెడ్ కు రెండు ,మూడెకరాలు ఉంటే సరిపోతుందని అందులో మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ కడతారని తెలిపారు .వాటిని పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేందుకు వీలుగా డివైడ్ చేస్తారన్నారు .ఈ రోజు శంఖుస్థాపన చేసుకున్నది కూడా అలాంటిదేనన్నారు . ఏపీఐఐసీ రెండెకరాల 40 సెంట్లు స్థలం కొనుగోలు చేసి ఈ షెడ్ ను మొత్తం 12 కోట్లతో %+%o2 విధానంలో ఇక్కడ మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ నిర్మిస్తారని చెప్పారు . ఈ బిల్డింగ్ లో 26 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు . గ్రౌండ్ ఫ్లోర్లో 14357 చదరపు అడుగుల విస్తీర్ణం లో 7 యూనిట్లు, ఫస్ట్ ఫ్లోర్లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణం లో 9 యూనిట్లు, సెకండ్ ఫ్లోర్ లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణం లో 10 యూనిట్లు ఏర్పాటుచేసుకునేలా డివైడ్ చేస్థామని తెలిపారు .ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి మాట్లాడుతు నెల్లూరు ,సిటీ రూరల్ లో ఎంఎస్ ఎం ఈ పార్కులు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు .అనుకున్నది సాధించే పట్టుదల ఉన్న వ్యక్తి మంత్రి నారాయణ అని కొనియాడారు .ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ఆలోచన చాలా మంచిదన్నారు . నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎం ఎస్ ఎమ్ ఈ పార్కు ఏర్పాటుకి మంత్రి నారాయణ కృషి చేసారన్నారు .భగత్ సింగ్ కాలనీకి గత ప్రభుత్వ నేతలు ద్రోహం చేస్తే , కాలనీ వాసులకు శాశ్వత ఇంటిపట్టాలతో పాటు ,నివాస ప్రాంతంలోనే ఎంఎస్ ఎం ఈ పార్కు పెట్టి ఉపాధి కల్పించాలని సంకల్పించి మాట నిలబెట్టుకున్న చేతల మంత్రిగా నారాయణ చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు .ఈ కార్యక్రమంలో నగర కమీషనర్ నందన్ ,ఆర్డీవో అనూష ,ఏపీఐఐసి జీఎం ప్రసాద్ ,జోనల్ మేనేజర్ శివకుమార్ ,టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనురాధ ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి , టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు ,కార్పొరేటర్ షఫియాబేగం ,క్లస్టర్ ఇంచార్జ్ జాహీర్ ,టీడీపీ నేతలు పాల్గొన్నారు .

## రైతులకు గోదాము ఓ ప్రయోజనకరమైన వేదిక.

-గొట్లూరులో బహుళ ప్రయోజన గోదాముకు శ్రీకారం.

-వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంచేందుకు గోదాం మంత్రి

-రైతులకు మౌలిక వసతుల కల్పనపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి.



ధర్మవరం రూరల్ : ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన బహుళ ప్రయోజన గోదామును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....... ఈ గోదాము నాబార్డ్ సహకారంతో గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడింది. ఇది గ్రామ స్థాయిలో వ్యవసాయ దిగుబడుల నిల్వ, ఉత్పత్తుల ప్రాసెసింగ్, విలువ వృద్ధి వంటి అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుంది అని తెలిపారు.రైతులకు మరింత లాభదాయకమైన ధరలు లభించేందుకు ఈ గోదాము ఓ ప్రయోజనకరమైన వేదికగా మారుతుంది అని తెలిపారు. అంతేకాకుండా, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ముఖ్యంగా రైతుల సాధికారతకు, రైతు సంఘాల స్థాయిని పెంచేందుకు అన్ని మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సొసైటీ సీవో, అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు, అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి, గొట్లూరు అనిల్, గ్రామ ప్రజలు, రైతులు, స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## మరణించిన వ్యక్తి పేరిట రేషన్ పంపిణీ.

- రేషన్ షాప్ నిర్వాహకుల గోల్ మాల్...



కామారెడ్డి : రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ఇబ్బందులు ఉండకుండా జనాల కడుపునిండా భోజనం చేయడానికి ఆహార పథకాన్ని ప్రవేశపెట్టింది. ఆహార పథకం అయితే బాగుంది కానీ ఇందులో రేషన్ డీలర్ల చేతివాటం, అధికారుల అలసత్వం, ప్రజలకు సరైన న్యాయం జరగకపోవడం ఇలాంటివి ఈ రోజుల్లో రోజువారిగా చూస్తున్నాం. ఒకానొక దశలో రేషన్ బియ్యం పక్కదారి పట్టి రైస్ మిల్లులకు మరియు విదేశాలకు ఎగుమతి అవుతుందంటే ప్రభుత్వం ఎంత నష్టపోతుందో అర్థం చేసుకోవచ్చు. ఈ మధ్యనే ఆంధ్రప్రదేశ్లో విదేశాలకు ఎగుమతి అవుతుంటే రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని చూపించారు. రేషన్ షాపులో కనీసం కాంటా కూడా సరిగా నిర్వహించక కిలో గోన సంచిలో తరుగు చేస్తూ ప్రజలకు కాంట జోకడంలో కిలో రేషన్ తక్కువగా వస్తుందని ప్రజలు ఎంత వాపోయినా కాని రేషన్ డీలర్లు అదే పనిగా చేస్తున్నారు. అధికారులకు ఫిర్యాదులు అందినా కానీ అధికారుల అలసత్వం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని అందిస్తున్న రేషన్ పథకం నిజంగానే అర్హులకు చేరుతున్నదా ? లేదా కొందరు మరణించిన వారి పేర్లను వాడుతూ రేషన్ దుర్వినియోగం చేస్తున్నారా ? ఈ ప్రశ్నలకు అవును అనేలా ఓ నిజమైన సంఘటన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఆరేపల్లి గ్రామంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. ఆరేపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య అనే వృద్ధుడు గత 2021 సంవత్సరంలోనే మృతి చెందాడు. గత నాలుగేళ్లుగా ఆయన మరణించిన కానీ ఆయన పేరు పై రేషన్ కార్డులో పేరు కొనసాగుతుంది. లెక్క తప్పకుండా గత నాలుగేళ్లుగా పెంటయ్య పేరు పై ప్రతి నెల రేషన్ సరఫరా జరుగుతుందన్న ఆరోపణలు ఆరేపల్లి గ్రామంలో కలకలం రేపుతుంది. మరణించిన వ్యక్తి పెంటయ్య పేరుపై ప్రతి నెల బియ్యం తీసుకోవడం అంటే మామూలు విషయం కాదు. ఇంకొక వైపు నిజమైన అర్హులకు ఇంకా రేషన్ అందక నష్టపోతున్నారు. ఇంకోవైపు మృతుల పేర్లను వాడుతూ ప్రభుత్వ పథకాలను దుర్వినియోగం చేస్తున్నారు. రేషన్ షాప్ నిర్వాహకులు మరియు అధికారులు పనితనం గురించి ప్రశ్నించక తప్పదన్న రీతిలో విధులు నిర్వహిస్తున్నారు. అయ్యా కలెక్టర్ సారు ఈ వ్యవహారంలో విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని రేషన్ అందని అర్హులు కోరుతున్నారు.

## పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వసంతోత్సవాలకు శనివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురార్పణ, సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు జరుగనున్నాయి. భక్తులు ఒక్కొక్కరు రూ.150/- చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు.ఈ ఉత్సవాల్లో భాగంగా మూడు రోజుల పాటు మధ్యాహ్నం 2.30 నుండి 4.30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపనతిరుమంజనం చేపడతారు. అలాగే రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాబు స్వామి, డిప్యూటీ ఈవో గోవింద రాజన్, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాస్కర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## బైక్ ని లారీ ఢీకొని వ్యక్తి మృతి...



కామారెడ్డి , : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మోడేగావ్ శివారులో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురెదురుగా వస్తున్న బైక్ ను లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. సదాశివ నగర్ ఎస్సై రంజిత్ తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన గంగుల నర్సాగౌడ్ (55) మొండిసడక్ నుండి తన స్వగ్రామమైన చిన్నమల్లారెడ్డికి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మోడేగావ్ గ్రామ శివారులో ఎదురెదురుగా అతివేగంగా వస్తున్న లారీ బైక్ ను బలంగా ఢీకొట్టింది, దీంతో నర్సాగౌడ్ తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## అమ్మ ఇచ్చిన రెండో జీవితం

ఏఐఎన్‌యూలో విభిన్నంగా మాతృదినోత్సవం

కిడ్నీలు దానం చేసిన తల్లులకు ఘనంగా సత్కారం

హైదరాబాద్, : అమ్మ అంటేనే త్యాగానికి, అంతులేని ప్రేమకు మరోపేరు. అలా త్యాగం చేసి.. తమ కిడ్నీలను తమ పిల్లలకు దానం చేసిన కొంతమంది తల్లులను ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ)లో మాతృదినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా సత్కరించారు. అమ్మ ఇచ్చిన రెండో జీవితం పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఒకసారి కాకుండా, రెండోసారి పిల్లలకు జన్మనిచ్చిన తల్లులను గౌరవించారు.మాతృదినోత్సవాన్ని ఏఐఎన్‌యూ ఈ సంవత్సరం మరింత పవిత్రంగా చేసింది. తమ పిల్లల జీవితాలు కాపాడేందుకు తమకిడ్నీలు దానం చేసిన తల్లుల గాథలను ఆస్పత్రి ద్వారా అందరికీ పంచింది. ఈ కార్యక్రమంలో వైద్యులు, రోగులు, వారి కుటుంబసభ్యులు అందరూ కలిసి పాల్గొన్నారు.కిడ్నీ మార్పిడి తర్వాత పూర్తిగా కోలుకున్న గ్రహీతలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వాళ్లంతా తమ జీవితాలను తల్లులు ఎలా సమూలంగా మార్చేశారో, అంతకుముందు తాము అనారోగ్యంతో ఎంత ఇబ్బంది పడ్డామో తడిగుండెలతో వివరించారు. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ మేనేజింగ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ సి.మల్లికార్జున మాట్లాడుతూ, "అవయవదానం అనేది ఒక వ్యక్తి వేరేవారికి చేయగలిగిన అతి గొప్పదానం. అది నిస్వార్థగుణానికి తార్కాణం. ఈ తల్లులు కేవలం పిల్లలను కని, పెంచడమే కాదు.. వాళ్లకు రెండోసారి జీవితం ఇచ్చారు. ఈ అద్భుతమైన త్యాగమూర్తులను మనం సన్మానించుకుంటున్నాం. ఇలాంటి అవయవదానాల్లో, ముఖ్యంగా తల్లి నుంచి వచ్చినప్పుడు కిడ్నీలు ఎక్కువకాలం పనిచేస్తాయి. బాగా సన్నిహితుల నుంచి రావడంతో శరీరం వాటిని తిరస్కరించే అవకాశాలు తక్కువ. రోగులు త్వరగా కోలుకుని, తమ పనులు చేసుకోగలరు" అని చెప్పారు.సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "మాతృదినోత్సవం రోజున ప్రపంచవ్యాప్తంగా తల్లులను గౌరవించుకుంటారు. ఈరోజు మనం దీన్ని విభిన్నంగా చేసుకుంటున్నాం. ఈ సన్మానం అనేది మనకు ఎప్పటికీ స్ఫూర్తినిచ్చే ఈ తల్లుల అపూర్వ త్యాగానికి చిన్న నూలుపోగు లాంటిదే" అన్నారు.సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్, నెఫ్రాలజీ విభాగాధిపతి డాక్టర్ పి.ఎస్. వలీ మాట్లాడుతూ, "తమ పిల్లలకు నిస్వార్థంగా తమ సొంత కిడ్నీలు దానం చేసి, వారి ప్రాణాలు రెండోసారి నిలబెట్టిన తల్లులను ఈ మాతృదినోత్సవాన మనం గౌరవించుకుంటున్నాం. తమపిల్లల పట్ల అపార ప్రేమాభిమానాలు చూపించడంతో పాటు, వారికి.. వారి కుటుంబాలకు బంగారు భవిష్యత్తును వీరు అందించారు. వారి త్యాగం తల్లీబిడ్డల మధ్య ఉండే అపురూపమైన బంధానికి, ప్రేమకు ఉండే శక్తికి ఒక నిదర్శనం. వారి అసాధారణ బలం, నిబద్ధతను ఎంతగానో కొనియాడుతున్నాం" అని తెలిపారు.మాతృప్రేమకు ఉన్న బలాన్ని తాజా పరిశోధన మరోసారి తెలిపింది: పిల్లలకు కిడ్నీలు దానం చేయడంలో తల్లులే ముందు ఉంటున్నారు. పిల్లల కిడ్నీమార్పిడి కేసులలోనూ ఇదే ఎక్కువగా కనిపిస్తోంది. పిల్లలకు, తల్లులకు రోగనిరోధకశక్తి పరంగా ఉండే సానుకూలత, సంరక్షణ బాధ్యతలు,

## మార్కెట్‌లో మరో నయా ఈవీ స్కూటర్ హల్‌చల్ రూ.42 వేలకే మీ సొంతం




ప్రపంచవ్యాప్తంగా ఇటీవల కాలంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా ప్రజలు రోజువారీ పనులకు వెళ్లడానికి ఈవీ స్కూటర్లను వాడేందుకు ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ డిమాండ్‌ను ఉపయోగించుకునే విధంగా కొన్ని కంపెనీలు తక్కువ ధరకే అధునాతన ఈవీలను మార్కెట్‌లో లాంచ్ చేస్తున్నాయి. ఒడిస్సే కంపెనీ కూడా తాజాగా హైఫై పేరుతో మరో ఈవీ స్కూటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. భారతదేశంలో ప్రముఖ ఈవీ స్కూటర్ తయారీదారు అయిన ఒడిస్సే మధ్య తరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ హైఫై పేరుతో కేవలం రూ.42 వేలకే ఓ కొత్త ఈవీ స్కూటర్‌ను లాంచ్ చేసింది. ముంబైకి చెందిన ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీ కంపెనీ అయిన ఒడెస్సే మే 10 నుంచి తమ డీలర్ల వద్ద ఈ స్కూటర్ కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. అలాగే ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది. హైఫై స్కూటర్ లాంచ్‌పై ఒడిస్సే ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ తక్కువ వేగంతో వెళ్లే హైఫై స్కూటర్ పట్టణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని లాంచ్ చేశామని స్పష్టం చేశారు. ఒడిస్సే హైఫై స్కూటర్ రెండు బ్యాటరీ ఎంపికలతో లాంచ్ చేశారు. 48 వాట్స్, 60 వాట్స్ బ్యాటరీ ఎంపికలతో ఈ స్కూటర్ కొనుగోలు చేయవచ్చు. ఒడిస్సే హైఫై స్కూటర్ 250 వాట్స్ ఎలక్ట్రిక్ మోటారు ద్వారా శక్తిని పొందితుంది. ఈ స్కూటర్ కేవలం గంటకు 25 కిలో మీటర్ల గరిష్ట వేగంతో మాత్రమే వెళ్తుంది. ముఖ్యంగా పట్టణ ప్రయాణికులకు అనువుగా ఈ స్కూటర్ ఉంటుంది. ఈ స్కూటర్ అధునాతన లిథియం అయాన్, గ్రాఫేన్ బ్యాటరీ సాంకేతికతతో ఆకట్టుకుంటుంది. ఈ స్కూటర్‌ను ఓ సారి ఛార్జ్ చేస్తే 70 నుంచి 89 కిలోమీటర్ల మైలేజీను అందిస్తుంది. ఈ స్కూటర్‌ను ఫుల్ చార్జ్ చేయడానికి 4 నుంచి 8 గంటల సమయం పడుతుంది. ఈ స్కూటర్ తేలికైన, కాంపాక్ట్ నిర్మాణంతో రావడం వల్ల ట్రాఫిక్‌లో కూడా సులభంగా వెళ్లిపోవచ్చు. ఒడిస్సే ఈవీ స్కూటర్‌లో క్రూయిజ్ కంట్రోల్, ఎల్ఈడీ డిజిటల్ మీటర్, రోజువారీ అవసరాలను అనుగుణంగా విశాలమైన బూట్ స్పేస్ ఆకట్టుకుంటాయి. ఈ స్కూటర్ ఐదు విభిన్న కలర్ వేరియంట్లలో లభిస్తుంది. రాయల్ మాట్టే బ్లూ, సిరామిక్ సిల్వర్, అరోరా మాట్టే బ్లాక్, ఫ్లేర్ రెడ్, జాడే గ్రీన్ రంగుల్లో ఈ స్కూటర్‌ను కొనుగోలు చేయవచ్చు. ఈ స్కూటర్ వీల్‌బేస్ 1325 మిమీ, గ్రౌండ్ క్లియరెన్స్ 215 మిమీగా ఉంది. ఈ స్కూటర్ బరువు కేవలం 88 కిలోలు (కర్బ్) మాత్రమే. సస్పెన్షన్ విధుల కోసం టెలిస్కోపిక్ ఫ్రంట్ ఫోర్కులు, వెనుక మోనో-షాక్ అబ్జార్బర్‌తో ఆకట్టుకుంటుంది

## ఆ పోస్టును అస్సలు నమ్మవద్దు తేల్చి చెప్పిన అధికారులు



టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీటఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్ లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీటఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీటఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

## ప్రయాణికులకు అలర్ట్ దేశవ్యాప్తంగా పలు ఎయిర్ పోర్టులు మూసివేత విమానాలు రద్దు



ఆపరేషన్ సిందూర్ కింద భారతదేశం పాకిస్తాన్‌లోని జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే-ఎ-తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుంది. ఆపరేషన్ సింధూర్‌తో అప్రమత్తమైన పాక్ సరిహద్దుల్లో కాల్పులకు పాల్పడింది. దీంతో అప్రమత్తమైన భారత ప్రభుత్వం జమ్మూ కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేసింది. కేవలం శ్రీనగర్ మాత్రమే కాదు..పహల్‌గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పాక్ ఉగ్రస్థావరాలపై భారత ఆర్మీ విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది స్థావరాలపై మెరుపు దాడులు చేసింది భారత సైన్యం. అయితే అంతర్జాతీయ సరిహద్దుకు దగ్గర్లోని ఉగ్రవాదుల స్థావరాలను మాత్రమే భారత్ టార్గెట్ చేసింది. అంతర్జాతీయ సరిహద్దుకు 100 కి.మీ దూరంలోని బహవల్‌పూర్‌లో ఉన్న జైష్ ఏ మొహమ్మద్ ప్రధాన కార్యాలయం మురిడ్కే, సాంబా ఎదురుగా సరిహద్దుకు 30 కి.మీ దూరంలో ఉన్న లష్కరే క్యాంప్‌పై దాడి చేసింది. అయితే ఆపరేషన్ సిందూర్‌లో 80 మందికి పైగా ఉగ్రవాదులు హతమైనట్లు తెలుస్తోంది. అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## పసిడి ప్రియులకు షాక్ మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు లేటెస్ట్‌గా తులం ఎంత ఉందంటే



బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి.. ఇటీవల గతంలో ఎన్నడూ లేని విధంగా ఆల్‌టైమ్ హైకి ఎగబాకి.. లక్ష మార్కు దాటిన విషయం తెలిసిందే.. ఆ తర్వాత పసిడి ధరలు క్రమంగా తగ్గుతూ వచ్చినట్లే వచ్చి.. మళ్లీ ఎగబాకుతున్నాయి.. వాస్తవానికి అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రకారం.. బంగారం, వెండి ధరల్లో ఎప్పటికప్పుడు మార్పులు, చేర్పులు జరుగుతుంటాయి. ఒక్కోసారి ధరలు తగ్గితే.. మరికొన్నిసార్లు పెరుగుతుంటాయి. ప్రస్తుతం బులియన్ మార్కెట్‌లో స్వచ్ఛమైన పసిడి ధర 99వేలకు పైగా ఉంది. మే 08 2025 గురువారం ఉదయం ఆరు గంటల వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. ధరలు స్వల్పంగా పెరిగాయి.. దేశీయంగా 22 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.90,760 గా ఉండగా.. 24 క్యారెట్ల పది గ్రాముల గోల్డ్ ధర రూ.99,010 గా ఉంది. వెండి కిలో ధర రూ.99,100లుగా ఉంది. పదిగ్రాముల బంగారంపై రూ.100, కిలో వెండిపై రూ.100 మేర ధర పెరిగింది. కాగా.. ప్రాంతాల వారీగా బంగారం, వెండి ధరల్లో వ్యత్యాసం ఉంటుంది.

**ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..**

**బంగారం ధరలు..**

హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

విశాఖపట్నం, విజయవాడ నగరాల్లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,910, 24 క్యారెట్ల ధర రూ.99,160 గా ఉంది.

ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.98,010 గా ఉంది.

చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల రేటు రూ.99,010 గా ఉంది.

బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.90,760, 24 క్యారెట్ల ధర రూ.99,010 గా ఉంది.

**వెండి ధరలు..**

హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.1,11,100
విజయవాడ, విశాఖపట్నంలో రూ.1,11,100
ఢిల్లీలో వెండి కిలో ధర రూ.99,100
ముంబైలో రూ.99,100
బెంగళూరులో రూ.99,100
చెన్నైలో రూ.1,11,100 లుగా ఉంది.

కాగా, ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవిగా గమనించగలరు. ఒకవేళ మీకు బంగారం, వెండి ధరల లేటెస్ట్ అప్‌డేట్ గురించి తెలియాలంటే ఈ మొబైల్ నెంబర్‌కు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.

## రైతులకు కేంద్రం శుభవార్త వచ్చే నెలలోనే పీఎం కిసాన్ సొమ్ము జమ



భారతదేశంలోని రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీమ్‌ను అమలు చేస్తుంది. ఈ స్కీమ్ ద్వారా కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో మూడు విడతలుగా కింద రూ.6 వేలను జమ చేస్తుంది. ఈ నేపథ్యంలో పీఎం కిసాన్ 20 వాయిదాపై కేంద్రం రైతులకు శుభవార్త చెప్పింది. వచ్చే నెలలో పీఎం కిసాన్ 20 విడతను జమ చేస్తామని స్పష్టం చేసింది. వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి, రైతుల ఆదాయాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా రైతులకు మద్దతు ఇస్తుంది. అలాంటి పథకం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి. దీని కింద కేంద్రం మూడు విడతలుగా డీబీటీ ద్వారా అర్హత కలిగిన రైతులకు సంవత్సరానికి రూ. 6,000 అందిస్తుంది. ఇప్పటివరకు ప్రభుత్వం నాలుగు నెలల విరామంతో 19 వాయిదాలను విడుదల చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరిలో 19వ విడతను విడుదల చేశారు. దీంతో 2.4 కోట్ల మంది మహిళా రైతులు సహా 9.8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది. 18వ విడత అక్టోబర్ 2024లో విడుదలైంది మరియు 17వ విడత జూన్ 2024లో చెల్లించారు. ప్రధానమంత్రి కిసాన్ పథకం కింద అర్హత కలిగిన రైతులకు ప్రతి నాలుగు నెలలకు రూ. 2,000 చొప్పున సంవత్సరానికి రూ. 6,000 చొప్పున అందిస్తారు. ఈ డబ్బును ప్రతి సంవత్సరం మూడు విడతలుగా అందిస్తారు. ఏప్రిల్-జూలై, ఆగస్టు-నవంబర్, డిసెంబర్-మార్చి నెలల్లో ఈ నిధిని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు. ఈ పథకాన్ని 2019 తాత్కాలిక బడ్జెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. పీఎం కిసాన్ చివరి 19వ విడత ఫిబ్రవరిలో విడుదల చేసినందున తదుపరి విడత (20వ విడత) పీఎం కిసాన్ పథకం జూన్ 2025లో విడుదలయ్యే అవకాశం ఉంది. ప్రధానమంత్రి మోదీ దీనిని విడుదల చేస్తారు. అయితే కచ్చితమైన తేదీ, స్థలం ఇంకా ప్రకటించలేదు. కాబట్టి రైతులు అర్హతను తనిఖీ చేయడం, కేవైసీ పూర్తి చేయడం, లబ్ధిదారుల స్థితిని తనిఖీ చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**మొబైల్ ఛార్జింగ్‌కి ఎంత విద్యుత్ ఖర్చు అవుతుందో మీకు తెలుసా..?**

పీఎం కిసాన్ స్టేటస్ తనిఖీ ఇలా
పీఎం కిసాన్ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించాలి
ఆ పేజీ కుడి వైపున ఉన్న 'మీ స్థితిని తెలుసుకోండి' ట్యాబ్‌పై క్లిక్ చేయ్యాలి.
ఫ్లిన్ నంబర్‌ను నమోదు చేసి, కాప్చా కోడ్‌ను పూరించి, 'డేటా పొందండి' ఎంపికను ఎంచుకోవాలి.
మీ బెనిఫిషరీ స్టేటస్ స్క్రీన్‌పై కనిపిస్తుంది.

## ఊపిరితిత్తుల వ్యాధులకు పతంజలి పరిష్కారం ఈ ఔషధం సర్వరోగ నివారిణి




పతంజలి శాస్త్రవేత్తలు చేసిన తాజా పరిశోధనలో, మైక్రోప్లాస్టిక్స్ వల్ల కలిగే ఊపిరితిత్తుల సమస్యలకు ఆయుర్వేద ఔషధం బ్రోంకోడిల్ ప్రభావవంతంగా ఉందని తేలింది. ఎలుకలపై నిర్వహించిన ఈ అధ్యయనం, బ్రోంకోడిల్ సైటోకిన్ విడుదలను తగ్గించి, ఊపిరితిత్తుల వాపును నివారిస్తుందని నిరూపించింది. ఈ పరిశోధన బయోమెడిసిన్ అండ్ ఫార్మకోథెరపీ జర్నల్ లో ప్రచురితమైంది. నేడు ప్రపంచం మొత్తం ప్లాస్టిక్ వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో బాధపడుతోంది. మైక్రోప్లాస్టిక్స్ అని పిలువబడే ఈ చిన్న ప్లాస్టిక్ కణాలు ఇప్పుడు గాలి, నీరు, ఆహారంలో కనిపిస్తాయి. మనం వీటిని ప్రతిరోజూ తెలియకుండానే తింటున్నాము. ఈ కణాలు మానవ శరీరంలోకి, ముఖ్యంగా ఊపిరితిత్తులలోకి ప్రవేశించినప్పుడు, ఈ కణాలు వాపు, చికాకు, కణ సంబంధమైన నష్టం వంటి సమస్యలను కలిగిస్తాయి. ఇది ఊపిరితిత్తుల వాపు, ఎయిర్‌వే హైపర్-రెస్పాన్సివ్‌నెస్ వంటి తీవ్రమైన వ్యాధులకు కారణమవుతుంది.

**పతంజలి పరిశోధన చేసింది**


పతంజలి శాస్త్రవేత్తలు ఎలుకలపై నిర్వహించిన తాజా పరిశోధనలో మైక్రోప్లాస్టిక్‌ల వల్ల కలిగే ఊపిరితిత్తుల పనితీరు క్షీణతను ఆయుర్వేద ఔషధం బ్రోంకోడిల్ ద్వారా చాలా వరకు నివారించవచ్చని నిర్ధారించారు. ఈ సంచలనాత్మక అధ్యయనం బ్రోంకో చికిత్స సైటోకిన్ విడుదల. ఎయిర్‌వే హైపర్-రెస్పాన్సివ్‌నెస్ వంటి మైక్రోప్లాస్టిక్-ప్రేరిత ఊపిరితిత్తుల వాపు గుర్తులను తగ్గించిందని నిర్ధారించింది. ఈ పరిశోధన ప్రపంచ ప్రఖ్యాత ఎల్సెవియర్ పబ్లికేషన్ ప్రచురించిన అంతర్జాతీయ పరిశోధన జర్నల్ బయోమెడిసిన్ అండ్ ఫార్మకోథెరపీలో ప్రచురించబడింది. ఈ సందర్భంగా ఆచార్య బాలకృష్ణ మాట్లాడుతూ.. ఆయుర్వేదాన్ని శాస్త్రీయంగా నిరూపించడం, ప్రపంచంలోని ప్రస్తుత ఆరోగ్య సంబంధిత సమస్యలకు పరిష్కారాలను అందించడం పతంజలి లక్ష్యమని అన్నారు. పర్యావరణ కారకాల వల్ల కలిగే వ్యాధులకు శాశ్వత జ్ఞానం, లక్ష్య పరిశోధన, ఆధార ఆధారిత వైద్యం ద్వారా పరిష్కారాలను కనుగొనడం సాధ్యమని ఈ పరిశోధన రుజువు చేస్తుంది. ఈ సందర్భంగా పతంజలి పరిశోధనా సంస్థ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ అనురాగ్ వర్ష్నే మాట్లాడుతూ, శాశ్వత జ్ఞానం, ఆధునిక శాస్త్రాల ఈ అద్భుతమైన సంగమం మొత్తం ప్రపంచాన్ని ఆరోగ్యవంతంగా మార్చే అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉందని అన్నారు. ఆయుర్వేదానికి సంబంధించిన ఈ పురాతన జ్ఞానాన్ని శాస్త్రీయ ఆధారాలతో అందించడమే మా ప్రయత్నం

## ధోనీలా ఆలోచిస్తే విజయం మీదే పెట్టుబడి సమయంలో వీటిని మరువొద్దు



మహేంద్ర సింగ్ ధోనీ.. ఈ పేరు తెలియని వారు మన దేశంలో ఎవ్వరూ ఉండదు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ను అభిమానించే వారందరికీ కూడా ధోనీ పేరు సుపరిచితమే. ఇండియన్ క్రికెట్ లో ఆయనకు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. లెజెండరీ క్రికెటర్లు కపిల్ దేవ్, సచిన్ టెండూల్కర్, సౌరవ్ గంగూలీ తర్వాత ఆటను శాసించిన నాయకుడు ధోనీ. ఆటలో సమయానికి అనుగుణంగా ఎత్తులు వేయడం, ప్రత్యర్థి బ్యాటర్లను తడబడేలా చేసి అవుట్ చేయడం, వికెట్ల వెనకాల మెరుపు వేగంతో స్టంపింగ్ చేయడం ధోనీకే సాధ్యం. క్రికెట్ తో పాటు వ్యాపార రంగంలోనూ ధోనీ విజయకేతనం ఎగురవేశాడు. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పెట్టుబడుల గురించి ఆయన ఎన్నో విలువైన విషయాలు వెల్లడించారు. మహేంద్ర సింగ్ ధోనీ చెప్పిన విషయాల్లోకి వెళితే.. పెట్టుబడి దారులు లాభం కోసం తొందరపడకూడదు. స్థిరమైన పెట్టుబడి మార్గాలను ఎంచుకోవాలి. తక్కువ రిస్కు ఉన్న వాటిని ఎంపిక చేసుకుంటే కాలక్రమీణా మంచి రాబడిని ఇచ్చే అవకాశం ఉంటుంది. త్వరిత లాభాల కోసం ప్రమాదకరమైన వాటిలో డబ్బులను జమ చేయవద్దు. ముఖ్యంగా మార్కెట్ పరిస్థితులను బట్టి అవసరమైన మార్పులు చేసుకుంటూ వెళ్లాలి. త్వరగా అధిక లాభాలు ఆర్జించాలనే ఉద్దేశంతో పెట్టుబడి పెట్టడం ప్రమాదకరమని ధోనీ చెప్పాడు. ఆయన ఉద్దేశంలో సరైన మార్గాల్లో పెట్టుబడి పెడితే మీ డబ్బు ఎక్కడికీ పోదు. పైగా మీకు మంచి ఫలితాలను అందిస్తుంది. మీ లక్ష్యాలకు అనుగుణంగా పెట్టుబడులు ఎంపిక చేసుకోవడం, వాటిని నిర్వహించడం చాలా ముఖ్యం. ప్రతి దానికి అనుకూల, ప్రతికూల పరిస్థితులు ఉంటాయి. ఎక్కువ రాబడిని, బహుమతులను కోరుకుంటే ప్రమాదం కూడా ఎక్కువగానే ఉంటుంది. క్రికెట్ తో పాటు వ్యాపారంలోనూ మహేంద్ర సింగ్ ధోనీ తనదైన ముద్ర వేశాడు. వ్యాపారంలో వివిధ రంగాలకు తన పెట్టుబడులను విస్తరించాడు. టెక్నాలజీ, మొబిలిటీ, ఫిన్ టెక్, వెల్నెస్, సస్టైనబిలిటీ వంటి రంగాల్లో ఇన్వెస్ట్ చేశాడు. అలాగే వివిధ స్టార్టప్ లకు కూడా మద్దతుగా నిలిచాడు. గరుడ ఏరోస్పేస్, ఈమోటోరాడ్, టాగ్జా రహూ, ఖటాబుక్ వంటి కంపెనీల్లో పెట్టుబడులు పెట్టాడు

## మళ్లీ సీన్ రివర్స్ బంగారం ధరల్లో ఊహించని మార్పు తులం ఎంతంటే



బంగారంపై పెట్టుబడి పెట్టిన వారికి ఇది లాభదాయకం అంటున్నారు మార్కెట్ విశ్లేషకులు. కానీ, ప్రస్తుత పెళ్లిళ్ల సీజన్, వచ్చే పండుగల నేపథ్యంలో బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి మాత్రం ఇది ఒక రకంగా చెప్పాలంటే షాకింగ్ న్యూస్ అని చెప్పవచ్చు అంటున్నారు. మరోవైపు భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం ప్రారంభం అయింది. మే 7వ తేదీ బుధవారం బంగారం ధరలు మళ్లీ పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ.9,847లకు చేరుకుంది. అదే క్రమంలోనే 22 క్యారెట్ల బంగారం ధర గ్రాముకు రూ. రూ.9,026లు పలుకుతోంది. ఇక,18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రు.7,385లకు అమ్ముడవుతోంది.

**పలు నగరాల్లో బంగారం ధరలు..**

చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు..బొడ్డు చుట్టూ

అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470 వద్దకు చేరింది.

ఇక ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,410కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,620 వద్ద కొనసాగుతుంది.


కోల్ కత్తాలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.98,470కు చేరింది.

బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.90,260 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.98,470 వద్ద కొనసాగుతుంది.

**వెండి ధరలు పరిశీలించినట్టయితే**

ఇకపోతే, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. దేశీయ మార్కెట్లో వెండి ధర గ్రాముకు రూ.107.80 లు కాగా, కిలో వెండి ధర రూ.1,07,800.

## ప్లేట్‌లో రోటీ లేదు అణు బాంబు వేస్తామని బెదిరిస్తున్నారు పాక్‌లో కిలో పిండి ధర ఎంత



పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత, భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. పాకిస్తాన్‌పై చర్య తీసుకోవడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ త్రివిధ దళాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. ఆ తర్వాత భారత సైన్యం యుద్ధానికి సన్నాహాలు ప్రారంభించింది. ఈ సన్నాహాలలో భాగంగా, యుద్ధం జరిగితే తమను తాము రక్షించుకోవడానికి, మే 7వ తేదీన దేశవ్యాప్తంగా అనేక నగరాల్లో మాక్ డ్రిల్స్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రతీకార చర్యకు భారత సైన్యం సిద్ధమవుతున్న తీరు చూసి, పాకిస్తాన్ నాయకులు, సైన్యం తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. అక్కడి స్థానిక ప్రజలకు వారి ప్రభుత్వంపై నమ్మకమే పోయింది. అయినప్పటికీ పాకిస్తాన్ నుండి పదే పదే అణు దాడి బెదిరింపులు వస్తున్నాయి. ఈ బెదిరింపు వెనుక చాలా కారణాలు ఉన్నాయి, ప్రధాన కారణాలలో ఒకటి పాకిస్తాన్‌కు వెళ్లే సింధు నది నీటిని భారత్ నిలిపివేసింది. రెండవ కారణం పాకిస్తాన్ ఆర్థిక పరిస్థితి యుద్ధం చేయడానికి సరిపోకపోవడం. పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. అక్కడ నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతోంది. భారతదేశంలో గోధుమ పిండి ధర సాధారణంగా రూ.40 నుండి ప్రారంభమై రూ.60-65 వరకు ఉంటుంది. దీనికి విరుద్ధంగా, పాకిస్తాన్‌లో పరిస్థితి చాలా దారుణంగా ఉంది. గోధుమ పిండి ధర ఆకాశాన్నంటుతోంది. పాకిస్తాన్ ఆన్‌లైన్ డెలివరీ కిరాణా యాప్‌లో శోధించినప్పుడు, భారతదేశానికి ఆనుకుని ఉన్న పాకిస్తాన్‌లోని లాహోర్ నగరంలో 5 కిలోల పిండి ధర రూ. 615. అంటే కిలో గోధుమ పిండి ధర అక్షరాల రూ.123. పహల్గామ్ దాడి తర్వాత, 1960లో సంతకం చేసిన సింధు జల ఒప్పందాన్ని భారతదేశం రద్దు చేసింది. దీని కారణంగా పాకిస్తాన్‌కు వెళ్లే నీటిని భారతదేశం నిలిపివేసింది. పాకిస్తాన్ వ్యవసాయంలో 80 శాతం సింధు నది నీటితోనే సాగు చేయడం జరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, ఈ నీరు ఎక్కువ కాలం నిలిచి ఉంటే, పాకిస్తాన్‌లో కరువు పరిస్థితి తలెత్తవచ్చు. పాకిస్తాన్‌లో ఆహార పదార్థాల ధరలు ఆకాశాన్నంటవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు

## కీరదోస ఎలా తినాలి తొక్క తీశా తీయకుండానా



సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది.. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచుకోవడానికి చక్కని పరిష్కారం కీరదోస. చాలా మంది కీరదోస తొక్క తీసి తింటారు. కొంతమంది తొక్క తీయకుండానే అలాగే తింటారు. కానీ కీరదోస అసలు ఎలా తింటే ఆరోగ్యానికి మంచిదో చాలా మందికి తెలియదు.

**1 / 5**

సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.సాధారణంగా కీరదోస తొక్కలు తీసి తింటే రుచిగా ఉంటుంది. నిజానికి, తొక్క భాగం ఎక్కువ పోషకమైనదట. దోసకాయ తొక్కలలో ఫైబర్, విటమిన్ కె, యాంటీఆక్సిడెంట్లు, సిలికా వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి.

**2 / 5**

కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు. కీరదోస తొక్క చేదుగా, కాస్త గట్టిగా కూడా ఉంటుంది. పైగా సాగు సమయంలో ఉపయోగించే పురుగుమందులు వీటిపై ఉంటాయి. ఇది శరీరానికి చాలా హానికరం. ఈ కారణంగా రసాయనాల ప్రభావాలను నివారించడానికి చాలా మంది కీరదోస తొక్క తీసి తినేందుకు ఆసక్తి చూపుతారు.

**3 / 5**

అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది. అయితే వీటిపై ఉండే రసాయనాలు పోవాలంటే చల్లటి నీటిలో బాగా కడిగి, కొద్దిగా ఉప్పు లేదా బేకింగ్ సోడాతో శుభ్రం చేస్తే పురుగుమందులు తొలగిపోతాయని నిపుణులు అంటున్నారు. ఇప్పుడు తొక్కతోనే తినడం పూర్తిగా సురక్షితం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, దోసకాయలను తొక్క తీయకుండా తినడం వల్ల అనేక ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి. లోపలి భాగాన్ని మాత్రమే తినడం ద్వారా నీరు, కొద్ది మొత్తంలో ఫైబర్ మాత్రమే లభిస్తుందట. అందువల్ల కీరదోస తినడానికి ముందు వాటిని బాగా కడగడం మంచిది.

**4 / 5**

దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి. దోసకాయ తొక్క తీయాలా.. వద్దా.. అనేది పూర్తిగా మీ ప్రాధాన్యత, శుభ్రపరిచే పద్ధతిపై ఆధారపడి ఉంటుంది. మీరు కీరదోస పూర్తి పోషకాలకు పొందాలనుకుంటే, ఆరోగ్యానికి 100 శాతం ప్రయోజనాలను పొందాలనుకుంటే, దానిని బాగా కడిగి తొక్క తీయకుండా తినండి.

## బండి మీద బజ్జీలు, పునుగులు మీ ఫేవరెట్టా ఈ 3 వ్యాధులు రావడం గ్యారెంటీ



రోడ్డు పక్కన బజ్జీలు, పునుగులు తినడం చాలా మందికి అలవాటు అయినప్పటికీ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ముఖ్యం. ఈ ఆహారాలు రుచికరమైనవి అయినా, వాటి తయారీలో పరిశుభ్రత, నాణ్యత లోపిస్తే ఆరోగ్య సమస్యలు తప్పవు. స్వల్పకాలిక సమస్యలైన ఫుడ్ పాయిజనింగ్ నుండి దీర్ఘకాలిక సమస్యలైన గుండె జబ్బుల వరకు ప్రమాదాలు ఉన్నాయి. వీటిని రెగ్యులర్ గా తినేవారిలో ఈ 3 రకాల వ్యాధుల ప్రమాదం తప్పదు.. రోడ్డు పక్కన స్టాళ్లలో విక్రయించే బజ్జీలు, పునుగులు రుచికరమైనవి, సరసమైనవి అయినప్పటికీ, వీటిని తరచూ తినడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. ఈ ఆహారాలు తయారీలో ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు, పరిశుభ్రత స్థాయిలు ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఈ ఆర్టికల్‌లో రోడ్డు పక్కన వేసే బజ్జీలు, పునుగులు తినడం వల్ల కలిగే సంభావ్య సమస్యలను వివరిస్తాము.

### పరిశుభ్రత లేకపోవడం వల్ల సమస్యలు

రోడ్డు పక్కన స్టాళ్లలో తరచూ పరిశుభ్రత ప్రమాణాలు తక్కువగా ఉంటాయి. ఉపయోగించే నీరు, వంట సామగ్రి, చేతులు శుభ్రంగా లేకపోతే, బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంలో కలుస్తాయి. ఇవి ఫుడ్ పాయిజనింగ్, వాంతులు, డయేరియా, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో, హెపటైటిస్ %ూ%, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవించవచ్చు.

### నూనె నాణ్యత వల్ల ఆరోగ్య సమస్యలు

బజ్జీలు, పునుగులు వేయడానికి ఉపయోగించే నూనె తరచూ పదేపదే వేడి చేయబడుతుంది. ఇలా చేయడం వల్ల నూనెలో ట్రాన్స్ ఫ్యాట్స్, ఫ్రీ రాడికల్స్ ఏర్పడతాయి, ఇవి గుండె జబ్బులు, కొలెస్ట్రాల్ స్థాయిల పెరుగుదలకు కారణమవుతాయి. అలాగే, నాణ్యత లేని లేదా కల్తీ నూనె ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడి వంటివి ఎదురవుతాయి.

### అధిక కేలరీలు, ఊబకాయం

బజ్జీలు, పునుగులు పాత నూనెలో వేయబడతాయి, ఇవి అధిక కేలరీలను కలిగి ఉంటాయి. తరచూ ఈ ఆహారాలను తినడం వల్ల ముఖ్యంగా మూడు రకాల ప్రమాదాలు పొంచి ఉన్నాయి. అవే బరువు పెరగడం, ఊబకాయం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ ఆహారాలలో ఉండే అధిక కొవ్వు, ఉప్పు రక్తపోటు, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక జబ్బుల ప్రమాదాన్ని పెంచుతాయి.

### జీర్ణ సమస్యలు

ఈ ఆహారాలు తరచూ బరువైనవి, జీర్ణం కావడానికి సమయం పడతాయి. అధిక నూనె, మసాలాల వాడకం వల్ల అజీర్ణం, గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలు రావచ్చు. కొన్ని స్టాళ్లలో వాడే మైదా, కల్తీ పదార్థాలు జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి.

### అలర్జీలు, ఆహార సున్నితత్వం

రోడ్డు పక్క స్టాళ్లలో ఉపయోగించే పదార్థాలు ఎల్లప్పుడూ తాజాగా లేదా నాణ్యమైనవిగా ఉండకపోవచ్చు. కొన్ని సందర్భాల్లో, కల్తీ రంగులు, సంరక్షణ పదార్థాలు లేదా అస్వచ్ఛమైన పదార్థాలు అలర్జీలకు కారణమవుతాయి. ఇవి చర్మంపై దద్దుర్లు,

## మర్చిపోకుండా ఉండేందుకు జపనీస్ వాడే మైండ్ ట్రిక్స్ తెలిస్తే షాకవ్వాల్సిందే



తెలివితేటలు, క్రమశిక్షణ వంటి పదాలు చెప్పగానే ముందుగా గుర్తొచ్చేది జపాన్ దేశమే. వీరి ఇంటిలిజెన్స్ ను ఉపయోగించి చేసే తయారు చేసే టెక్నాలజీకి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. అయితే, వీరు ఏ విషయాన్నైనా మర్చిపోకుండా ఎలా గుర్తుపెట్టుకుంటారు అనేది అంతుచిక్కని విషయం. అందుకోసం వీరు కొన్ని టెక్నిక్స్ ను ఉపయోగిస్తారట. వీటివల్లే వారు అంత తెలివిగా ఉంటారంటారు. అవేంటో చూద్దాం. మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచేందుకు షిచిడా పద్ధతి ఉపయోగపడుతుంది. ఈ విధానంలో సమాచారాన్ని రంగుల బొమ్మలు లేదా కథల రూపంలో ఊహించుకోవడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక జాబితాను గుర్తుంచుకోవాలంటే, దానిని ఒక సజీవ కథగా మార్చి, మెదడు సృజనాత్మక భాగాన్ని ఉత్తేజపరచడం ద్వారా గుర్తుంపు సులభమవుతుంది. ఈ పద్ధతి జపాన్ విద్యా విధానాల్లో విస్తృతంగా ఉపయోగిస్తుంటారు.ఎన్-బ్యాక్ టెక్నిక్‌ట ఎన్-బ్యాక్ టెక్నిక్ మెదడు గుర్తుంచుకునే సామర్థ్యాన్ని, ఏకాగ్రతను పెంచే మానసిక వ్యాయామం. ఈ పద్ధతిలో ఒక వరుసలోని అంశాలను కొన్ని దశల ముందు నుంచి గుర్తుచేసుకోవాలి. ఉదాహరణకు, రెండు లేదా మూడు అంశాల ముందు ఉన్న వాటిని గుర్తుంచుకోవడం. ఈ విధానం ద్వారా క్రమంగా మెదడు పనితీరు మెరుగుపడి, సమాచారాన్ని త్వరగా గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది.

### చంకింగ్ (కాంజీ నేర్చుకునే శైలి)

సంక్లిష్ట సమాచారాన్ని చిన్న, సులభమైన భాగాలుగా విభజించడం చంకింగ్ పద్ధతి యొక్క ప్రధాన ఉద్దేశం. జపాన్ కాంజీ అక్షరాలను నేర్చుకునే విధానం నుంచి ఈ టెక్నిక్ పుట్టింది. ఉదాహరణకు, ఒక పెద్ద సంఖ్యను గుర్తుంచుకోవాలంటే, దానిని చిన్న సమూహాలుగా విభజించి నేర్చుకోవడం ద్వారా మెదడుకు సులభతరం అవుతుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంలో సహాయపడుతుంది.

### స్పేస్డ్ రిపిటీషన్

సమాచారాన్ని దీర్ఘకాలం గుర్తుంచుకోవడానికి స్పేస్డ్ రిపిటీషన్ అనేది ఒక శక్తివంతమైన పద్ధతి. ఈ టెక్నిక్‌లో సమాచారాన్ని నిర్దిష్ట వ్యవధులలో (ఉదాహరణకు, 1 రోజు, 3 రోజులు, 7 రోజులు) పునరావృతం చేయడం జరుగుతుంది. భాషా నేర్చుకోవడంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉపయోగించబడుతుంది. క్రమం తప్పకుండా పునరావృతం చేయడం వల్ల మెదడు సమాచారాన్ని బలంగా నిలుపుకుంటుంది.

### మైండ్ మ్యాపింగ్ (బుజాన్ శైలి)

మైండ్ మ్యాపింగ్ అనేది సమాచారాన్ని దృశ్య రూపంలో రూపొందించే పద్ధతి. ఒక కేంద్ర ఆలోచన చుట్టూ సంబంధిత విషయాలను చిత్రం లేదా రేఖాచిత్రం రూపంలో అనుసంధానం చేయడం ద్వారా ఈ టెక్నిక్ పనిచేస్తుంది. ఈ విధానం సమాచారాన్ని వ్యవస్థీకరించడంతో పాటు, దానిని సులభంగా గుర్తుంచుకోవడంలో సహాయపడుతుంది. జపాన్ విద్యార్థులు ఈ పద్ధతిని ఉపయోగిస్తారు.

### పురుసాటో జ్ఞాపక టెక్నిక్

పురుసాటో టెక్నిక్ సమాచారాన్ని మనసుకు సుపరిచితమైన స్థలాలు లేదా వ్యక్తిగత జ్ఞాపకాలతో అనుసంధానం చేసే పద్ధతి. ఉదాహరణకు, మీ సొంత ఊరిలోని ఒక ప్రదేశంతో సమాచారాన్ని జోడించడం ద్వారా భావోద్వేగ సంబంధాన్ని ఏర్పరచుకోవచ్చు. ఈ భావోద్వేగ అనుబంధం మెదడులో సమాచారాన్ని ఎక్కువ కాలం నిలిపి ఉంచడంలో సహాయపడుతుంది.

## బరువు తగ్గడానికి డైట్ చేస్తున్నాం పొరపాటున కూడా తొద్దు



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా అధిక బరువు ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. దీంతో బరువు తగ్గేందుకు తినే ఆహారం విషయంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నారు. స్పెషల్ డైట్ ని ఫాలో అవుతారు. డైట్ లో పండ్లు తినడం ఆరోగ్యకరమైనదని భావిస్తారు. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి ఉపయోగపడవు. డైటింగ్ చేస్తున్నప్పుడు మీ డైట్‌లో ఏ పండ్లను చేర్చుకోకూడదో ఈ రోజు తెలుసుకుందాం.. బరువు తగ్గడానికి డైటింగ్ ప్రారంభించినప్పుడు మొదట తినే ఆహారంలో ఆరోగ్యకరమైన పదార్థాలను చేర్చుకోవడంపై దృష్టి పెడతారు. అందులో పండ్లను ఆరోగ్యకరమైన ఎంపికగా భావించి ప్రతిరోజూ వాటిని తినడం ప్రారంభిస్తారు. పండ్లలో పోషకాలు సమృద్ధిగా ఉండటమే కాదు శరీరానికి మేలు చేసే ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. అయితే అన్ని రకాల పండ్లు బరువు తగ్గడానికి సహాయపడవని మీకు తెలుసా? అవును కొన్ని పండ్లలో సహజ చక్కెర , కేలరీలు ఉంటాయి. అవి మీ బరువు తగ్గించే ప్రక్రియకు ఆటంకం కలిగిస్తాయి. తరచుగా ప్రజలు ఆరోగ్యంగా ఉన్నామని భావిస్తూ కొన్ని రకాల పండ్లను తీసుకుంటారు. ఈ రోజు డైటింగ్ చేసేవారు ఏ ఏ పండ్లకు దూరంగా ఉండాలో తెలుసుకుందాం..

అరటిపండ్లు: అరటిపండ్లలో అధిక మొత్తంలో చక్కెర, కేలరీలు ఉంటాయి. ఒక మధ్య తరహా అరటిపండులో దాదాపు 100-120 కేలరీలు, అధిక కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఎవరైనా డైటింగ్ చేస్తుంటే శరీరంలో కేలరీల సమతుల్యతను పాడు చేస్తుంది.

ద్రాక్ష: ఇవి తియ్యగా ఉంటాయి. వీటిలో చాలా సహజ చక్కెర ఉంటుంది. వీటిని ఎక్కువ పరిమాణంలో తింటే బరువు తగ్గడానికి బదులుగా పెరుగుతారు. అలాగే ఇవి త్వరగా జీర్ణమవుతాయి. కనుక మీకు త్వరగా ఆకలి అనిపిస్తుంది. అతిగా తినే అవకాశం ఉంది.

అజర్‌బైజాన్, టర్కీదేశాలను బహిష్కరించాలని భారతీయులు పిలుపు..

పుచ్చకాయ: పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా పుచ్చకాయలో ఎక్కువగా ఉంటుంది. దీని అర్థం ఇది త్వరగా చక్కెరగా మారుతుంది. ఇన్సులిన్ స్పైక్‌లకు కారణమవుతుంది. కనుక పుచ్చకాయ బరువు తగ్గడాన్ని అడ్డుకుంటుంది.


మామిడి పండు: సాధారణ డైట్ తీసుకునే వారికి వేసవి పండ్లు తగినవి కావు. మామిడి పండ్లలో చాలా సహజ చక్కెర, కేలరీలు ఉంటాయి. ముఖ్యంగా పండిన మామిడి పండ్లు బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మది చేస్తాయి. కనుక వీలైతే, వీటిని డైట్ చేసేవారు దూరం పెట్టండి.

పైనాపిల్: పైనాపిల్‌లో కూడా అధిక మొత్తంలో ఫ్రక్టోజ్ ఉంటుంది. ఎవరైనా బరువు తగ్గడానికి ప్రయత్నిస్తుంటే పరిమిత పరిమాణంలో తినండి. దీనిని భారీ మొత్తంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి.

ఏ పండ్లు తినాలంటే

డైటింగ్ చేస్తున్నప్పుడు అన్ని రకాల పండ్లను మానేయల్సిన అవసరం లేదు. పండ్లను తెలివిగా ఎంచుకుని తినాలి. డైటింగ్ చేస్తున్నప్పుడు ఆపిల్, బొప్పాయి, జామ, బెర్రీలు, నేరేడు పండ్లను తినవచ్చు. వీటిలో కేలరీలు తక్కువగా..ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు తగ్గడానికి సహాయపడతాయి.

## కంటి దురద ఈ వ్యాధికి ప్రారంభ సంకేతం బీ కేర్ ఫుల్ బ్రదర్



వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని.. ఇటీవలి కాలంలో కళ్ళు దురద సాధారణ సమస్యగా మారింది. వేసవి, శీతాకాలంలో పొడి గాలితోపాటు దైనందిన జీవనశైలి అలవాట్లు కంటి అసౌకర్యానికి కారణంగా చెప్పవచ్చు. కానీ ఇది కేవలం అలెర్జీల వల్ల మాత్రమే కాదు, అనేక రకాల ఆరోగ్య సమస్యలకు సంకేతం కూడా. దానికి కారణమేమిటో అర్థం చేసుకుని దానికి సరైన చికిత్స చేయడం వల్ల కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కళ్ళు దురదకు కారణమేమిటి? వాటిని నివారించడానికి ఇక్కడ కొన్ని చిట్కాలను నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం..

**అలెర్జీ**

దుమ్ము లేదా ఇతర అలెర్జీ కారకాలు కళ్ళలో దురద, ఎరుపు, నీరు కారడానికి కారణమవుతాయి.

**పొడి కళ్ళు**

కళ్ళు తగినంత నీటిని ఉత్పత్తి చేయనప్పుడు లేదా కన్నీళ్లు చాలా త్వరగా పొడి బారినప్పుడు దురదగా మారుతాయి. స్క్రీన్‌ల ముందు ఎక్కువ సమయం గడపడం, ఎయిర్ కండిషనింగ్ ఉపయోగించడం లేదా తక్కువ తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం గడపడం వల్ల కూడా ఇది సంభవించవచ్చు.

**ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!**

**కంటి ఇన్ఫెక్షన్**

కండ్లకలక వంటి బాక్టీరియల్ లేదా వైరల్ ఇన్ఫెక్షన్లు దురద, కళ్ళు ఎర్రబడటానికి కారణమవుతాయి.

**కాంటాక్ట్ లెన్సులు**

కాంటాక్ట్ లెన్స్‌లను సరిగ్గా శుభ్రం చేయకపోవడం, ఎక్కువసేపు వాటిని ధరించడం వల్ల కళ్ళు దురద లేదా అసౌకర్యంగా ఉంటాయి.

పర్యావరణ కారకం కాలుష్యం, పొగ లేదా ఇతర రసాయనాలు కళ్ళను చికాకు కలిగిస్తాయి. వేసవి ఎండ వేడి లేదా శీతాకాలపు చల్లని గాలి కళ్ళ చికాకు, దురదకు కారణమవుతాయి.

**మందుల దుష్ప్రభావాలు**

కొన్ని మందులు కళ్ళు ఎండిపోయి దురదకు కారణమవుతాయి. బ్లెఫారిటిస్ (కనురెప్పల వాపు), తామర లేదా థైరాయిడ్ సంబంధిత సమస్యలు కూడా కళ్ళ దురదకు కారణమవుతాయి. కొన్ని సందర్భాల్లో డయాబెటిస్ లేదా ఆటో ఇమ్యూన్ వ్యాధులు కూడా కళ్ళను ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు వేడి వస్తువులను తిన్న తర్వాత కూడా దురద, కళ్ళు ఎర్రబడటం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సందర్భంలో పుష్కలంగా నీరు తాగడం, టీ- కాఫీ వంటి పానీయాలు తీసుకోకపోవడం మంచిది. సమస్య తీవ్రమైతే వైద్యుడిని తప్పనిసరిగా కలవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

## ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా ఇకపై పారేయకండి ఇలా వాడితే బోలెడన్ని లాభాలు



నిమ్మకాయలు ఆరోగ్యానికి చాలా మంచివి. కానీ తాజా నిమ్మకాయల కంటే ఎండిన నిమ్మకాయలలో ఎక్కువ పోషకాలు ఉంటాయని మీకు తెలుసా? అవును.. ఎండిన నిమ్మకాయల్లో విటమిన్ సి , ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, విటమిన్ బి12 వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయట. ఈ పోషకాలు శరీర ఆరోగ్యాన్ని కాపాడుతాయి. అందుకే మీరు ఇంట్లో ఎండిన నిమ్మకాయలను పారేస్తుంటే.. ఈరోజే వాటిని పారేయడం మానేయండి. ఎందుకంటే ఎండిన నిమ్మకాయ ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎండిన నిమ్మకాయలను బయటపడేస్తున్నారా? ఇకపై పారేయకండి.. ఇలా వాడితే బోలెడన్ని లాభాలు.. ఎండిన నిమ్మకాయలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అజీర్ణం, పేగు సంబంధిత రుగ్మతలు వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది మలబద్ధకం లేదా ఇతర జీర్ణ సమస్యలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలోని విటమిన్ సి శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వైరస్‌లు, బ్యాక్టీరియా వంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. వాతావరణంలోని మార్పులను తట్టుకునే సామర్థ్యాన్ని కూడా అందిస్తుంది. ఎండిన నిమ్మకాయలను తక్కువ మొత్తంలో క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఎండిన నిమ్మకాయల్లో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఈ అంశాలు మన చర్మానికి మంచివి. కాబట్టి వీటిని క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల చర్మం శుభ్రంగా, ప్రకాశవంతంగా మారుతుంది. చర్మంపై ఉన్న మచ్చలు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఎండిన నిమ్మకాయలు రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. వీటిలోని పొటాషియం కంటెంట్ రక్తపోటును నియంత్రిస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఎండిన నిమ్మకాయలలో ఉండే ఫైబర్ కంటెంట్ శరీరానికి శక్తిని అందించడమే కాకుండా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది. తద్వారా ఆకలి తగ్గుతుంది. అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎండిన నిమ్మకాయలు సహజ నిర్విషీకరణకారిగా పనిచేస్తాయి. అవి శరీరం నుండి విషాన్ని తొలగించడం ద్వారా శరీరాన్ని శుభ్రపరిచే ప్రక్రియలో సహాయపడతాయి. ఇవి కాలేయ ఆరోగ్యానికి అవసరమైన విటమిన్లు, జీర్ణ రసాయనాలను కూడా అందిస్తాయి.

### దీన్ని ఎలా తినాలి?

ఎండిన నిమ్మకాయలను నేరుగా తినవచ్చు లేదా చాట్స్‌లో లేదా ఇతర వంటకాలకు జోడించడం ద్వారా తినవచ్చు. వీటిని మీ రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా, మీ ఆరోగ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవచ్చు. ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

గమనిక: ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు

Printed,Published and Owned by GILAKARA SRIDHAR, Printed at M/S Kakatiya Printers ,H.NO. 24-91/72,73,74 IDA Uppal, Uppal Mandal,Medchal Malkajgiri District,Telangana, Published at,H.NO.1-5-631/276,Abedkar Colony,Old Alwal Village,Alwal Mandal,Medchal Malkajgiri District,Telangana,cell 6305539214,Editor GILAKARA SRIDHAR,RNI NO,TEL TEL/2016/71618. gmail: maroudayam20@gmail.com